

## మణుగూరులో పర్యటించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 11:** మణుగూరులో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అయన మణుగూరు జడ్పీ హైస్కూల్‌లో ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ పాటి నాగ బాబు తదితరులు పాల్గొన్నారు.


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 12 డిసెంబర్ 2025 | 16 పేజీలు






# పల్లె పోరులో హస్తం హవా

## ఉత్కంఠ రేపిన ఫలితాలు

- గట్టి పోటీ ఇచ్చిన బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులు
- స్వల్ప ఓట్లతో నెగ్గిన అనేకమంది అభ్యర్థులు
- బిజెపి టిడిపి పల్లె పోరులో కనుమరుగు
- మొదటి విడత పోలింగ్ 90.08 శాతం నమోదు
- భట్టి నియోజకవర్గంలో సిపిఎం దూకుడు
- తుమ్మల నియోజకవర్గ రఘునాథపాలెంలో బిఆర్ఎస్‌కు సుస్థిర స్థానం
- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు
- గట్టి బందోబస్తు విధించిన పోలీసులు
- ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పోలింగ్
- మిగతా రెండు విడతల్లోను కాంగ్రెస్‌కు కలిసి వచ్చే అవకాశాలు

**ఖమ్మం డిసెంబర్ 11, ప్రభాత వార్త:** ఖమ్మం జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని ఏడు మండలాల్లో గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని తిరుగులేని విజయ డంక మోగించారు. కొన్ని స్థానాలలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థులకు ముచ్చమటలు పట్టించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సిపిఎం దూకుడుగా వ్యవహరించి తమ ఉనికిని చాటుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గం ఖమ్మం నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక మండలం రఘునాథపాలెం లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు పలుకు గ్రామస్థానాల్లో పాగా వేసి పలు గ్రామ పంచాయతీలలో సర్పంచులుగా విజయం సాధించారు.

2లో

### ఫేస్ బుక్.. వాట్సప్‌లలో సర్పంచ్

## అభ్యర్థుల హడావుడి..

**గ్రామాల గడప దాటి..ఆన్ లైన్ లో ప్రచార యాత్ర..**

**ఎన్నికలవేళ సామాజిక మాధ్యమాలలో హవా..**


**ఏన్కూరు,డిసెంబర్ 11, ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల సందడి.. గ్రామాల గడప దాటి ఇప్పుడు మొబైల్ స్క్రీన్ లో చోటు చేసుకుంటుంది. సర్పంచ్ అభ్యర్థులు..తమ ప్రచారాన్ని గ్రామ వీధుల్లో మాత్రమే కాకుండా..సోషల్ మీడియాలో భారీగా విస్తరిస్తు న్నారు. ఓ టర్లను ఆకట్టుకునేలా తమ సేవలు..తమ వ్యక్తిత్వం.. తాము నెరవేర్చుపోయే హామీల ను రిల్లు.. షార్ట్ వీడియోల రూపంలో అందిస్తున్నారు.ప్రతి ఇంటికి వెళ్లే ప్రచారంతో పాటు ప్రతి మొబైల్ ఫోన్లకు చేరాలన్న ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి.



2లో

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పల్లె పోరు రసవత్తరంగా మారింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా అనంతరం వారి గుర్తులు కూడా కేటాయించడంతో పోటీకి సర్వం సిద్ధం చేసు కుంటున్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోవడం, రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ప్రస్తుతం 21 గ్రామపంచాయతీలో ఎన్నిక జరుగు తోంది. 21 గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 64 మంది,142 వార్డులకు 361 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరంతా ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థుల రాజకీయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

*విజయం సాధించేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు*




## సందడి

### పల్లె పోరు రసవత్తరం

- సర్పంచ్ పదవే లక్ష్యంగా రాజకీయం
- కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ మధ్య తీవ్ర పోటీ
- తగ్గేదే లేదంటున్న బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు.. చలిని సైతం లెక్కచేయకుండా విస్తృత ప్రచారం



2లో

# పల్లె పోరులో హస్తం హవా

ఉత్కంఠ రేపిన ఫలితాలు

గట్టి పోటీ ఇచ్చిన బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులు

స్వల్ప ఓట్లతో నెగ్గిన అనేకమంది అభ్యర్థులు

బిజెపి టిడిపి పల్లె పోరులో కనుమరుగు

మొదటి విడత పోలింగ్ **90.08** శాతం నమోదు

భట్టి నియోజకవర్గంలో సిపిఎం దూకుడు

తుమ్మల నియోజకవర్గ రఘునాథపాలెంలో బిఆర్ఎస్‌కు సుస్థిర స్థానం

పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు

గట్టి బందోబస్తు విధించిన పోలీసులు

ఖమ్మం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పోలింగ్

మిగతా రెండు విడతల్లోను కాంగ్రెస్‌కు కలిసి వచ్చే అవకాశాలు

ఖమ్మం డిసెంబర్ 11, ప్రభాత వార్త: ఖమ్మం జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలోని ఏడు మండలాల్లో గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని తిరుగులేని విజయ డంక మోగించారు. కొన్ని స్థానాలలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థులకు ముచ్చమటలు పట్టించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సిపిఎం దూకుడుగా వ్యవహరించి తమ ఉనికిని చాటుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్గం ఖమ్మం నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక మండలం రఘునాథపాలెం లో బి ఆర్ ఎస్ అభ్యర్థులు పలుకు గ్రామస్థానాల్లో పాగా వేసి పలు గ్రామ పంచాయతీలలో సర్పంచులుగా విజయం సాధించారు. తమ సుస్థిర స్థానాన్ని పదిలం చేసుకున్నారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు ముచ్చమటలు పట్టించారు. ప్రతిపక్ష పార్టీలు బలహీనంగా ఉన్న స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయ దుందుభి మోగించారు. అభ్యర్థులు హోరా హోరీగా తలపడ్డారు. గెలుపు కోసం ఓటర్లకు అభ్యర్థి మద్దతు దారులు పెద్ద ఎత్తున డబ్బు ,మద్యం పంపిణీ చేశారు. అనేక హామీలు గుప్పించారు. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు పడరాన్ని పాట్లు పాడారు. వారం రోజులు పాటు నిద్రలేని రాత్రులు గడిపారు. పోలింగ్ బూతుల వద్ద ఓటర్లు, ప్రధానంగా మహిళలు ఉదయం నుంచే క్యూ లైన్ లలో బారులు తీరారు.పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. గ్రామాలలో నరాలు తెగే ఉత్కంఠ తో ఫలితాల కోసం అభ్యర్థులు, కార్యకర్తలు, ప్రజలు వేచి చూశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట పోలీసు బందోబస్తు నిర్వహించారు.7 మండలాల పరిధిలో 192 గ్రామాలకు గాను ఇప్పటికే 20 గ్రామాలు ఏకగ్రీవంగా నిలిచాయి. మిగిలిన 172 గ్రామాలకు జరిగిన పోలింగ్ లో 488 మంది సర్పంచ్ అభ్యర్థులు రంగంలో దిగారు. 1,415 వార్డులకు జరిగిన ఎన్నికలలో 3,424 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. మొదటి విడత ఎన్నికల పోలింగ్ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 90.08 శాతం నమోదయింది. జిల్లాలోని ఏడు మండల పరిధిలో జరిగిన పోలింగ్ సరళి ఉదయం 9 గంటల వరకు 23.29 శాతం, 11 గంటల వరకు 52.25 శాతం, 1 గంట వరకు 86.95 శాతం పోలింగ్ నమోద యింది. 1 గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని అధికారులు కల్పించారు. మొదటి విడత పోలింగ్ జరిగిన బోనకల్ మండలంలో 90.85 శాతం, చింతకాని మండలంలో 91.05 శాతం, కొణిజెర్ల మండలంలో 89.61 శాతం, మధిర మండలంలో 90.08 శాతం, రఘునాథపాలెం మండలంలో 91.09 శాతం, వైరా మండలంలో 90.67 శాతం, ఎర్రుపాలెం మండలంలో 87.28 శాతం పోలింగ్ నమోదై మొత్తం ఖమ్మం జిల్లా ఏడు మండలాలు కల్పి భారీగా 90.08 శాతం పోలింగ్ నమోదయింది.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం జిల్లా కలెక్టర్,సాధారణ పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుదామారావు పోలింగ్ సరళి పరిశీలించారు. రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం పోలింగ్ కేంద్రం కలెక్టర్ సందర్శించి, పోలింగ్ సరళిని పరిశీలించారు. రఘునాథపాలెం మండలం బాధ్యతండలో రెండు ఓట్లతో బి ఆర్ ఎస్ అభ్యర్థి మెజార్టీ సాధించారని దానికి సంబంధించిన ఫలితాలు అధికారులు ప్రకటించడం లేదని కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చిమ్మపూడి గ్రామంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ కార్యకర్తలు డబ్బులు పంచె అంశంలో చిన్నపాటి వివాదానికి దిగారు. కాంగ్రెస్ పార్టీ ఈసారి వ్యూహాత్మకంగా ఖమ్మం కార్పొరేటర్‌లను ఇతర ముఖ్య కాంగ్రెస్ నేతలను గ్రామాలలో బాధ్యతలు అప్పగించి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల విజయం కోసం రాత్రింబవళ్ళు గ్రామాలలో మఖం వేశారు. రెండో విడత, మూడో విడత ఎన్నికల్లో కూడా ఇదే విధంగా గ్రామాలలో మఖం వేసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో గ్రామ పంచాయతీలో కూడా సాధారణంగా అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు రావడం సహజం.రెండో విడత పోలింగ్ ఈనెల 14న ఆరు మండలాలలో, మూడో విడత పోలింగ్ ఈనెల 17న ఏడు మండలాలలో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తున్నారు. చింతకాని మండలం పాతర్లపాడు లో ఇటీవల సిపిఎం నేత సామినేని రామారావు హత్యకు గురైన పాతర్లపాడు లో సిపిఎం సర్పంచ్ స్థానంతో పాటు 12 వార్డు స్థానాలకు గాను 11 వార్డు స్థానాలు సిపిఎం అభ్యర్థులు ఘనవిజయం సాధించడం చర్చినిఅంశంగా మారింది.

## ఫేస్ బుక్.. వాట్సప్ లలో సర్పంచ్

# అభ్యర్థుల హడావుడి..

గ్రామాల గడప దాటి..ఆన్ లైన్ లో ప్రచార యాత్ర.

ఎన్నికలవేళ సామాజిక మాధ్యమాలలో హవా.

**ఏన్కూరు,డిసెంబర్ 11, ప్రభాత వార్త:** గ్రామపంచాయతీ ఎన్నికల సందడి..గ్రామాల గడప దాటి ఇప్పుడు మొబైల్ స్క్రీన్ లో చోటు చేసుకుంటుంది.సర్పంచ్ అభ్యర్థులు..తమ ప్రచారాన్ని గ్రామ వీధుల్లో మాత్రమే కాకుండా..సోషల్ మీడియాలో భారీగా విస్తరిస్తున్నారు.ఓ టర్లను ఆకట్టుకునేలా తమ సేవలు..తమ వ్యక్తిత్వం..తాము నెరవేర్చపోయే హామీల ను రిల్లు.. షార్ట్ వీడియోల రూపంలో అందిస్తున్నారు.ప్రతి ఇంటికి వెళ్లే ప్రచారంతో పాటు ప్రతి మొబైల్ ఫోన్లకు చేరాలన్న ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామస్తులకు చేరువ అవడంతో సోషల్ మీడియా వేగం ఎం తగానో..ఉపయోగపడుతుందని అభ్యర్థులు భావిస్తున్నారు.ఎన్నికలవేళ త మ వైపు ఓటర్ల దృష్టిని మళ్లించే క్రమంలో డిజిటల్ ప్రచారం కీలక సాధనంగా మారింది.ఈ దారిలో ముందడుగు వేస్తున్నట్లు అన్ని పార్టీల అభ్యర్థులు చెబు తున్నారు.వార్డు సభ్యులు తగ్గడం లేదు..సర్పంచులే కాదు..వార్డు సభ్యుల అభ్యర్థులు సోషల్ మీడియాను బలమైన ఆయుధంగా మలుచుకుంటున్నారు.తమ ప్రాంతంలో చేసిన సేవలు..తాము చేయబోయే పనులు..సమస్యల జాబితా..అన్ని వీడియోలు ద్వారా ప్రజల్లోకి పంపిస్తున్నట్లు చెబుతున్నారు.వాట్సప్ గ్రూపులో క్షణాలలో వ్యాప్తి చెందే సం దేశాలు..తమకు మంచి గుర్తింపు తెస్తున్నాయని అభ్యర్థులు చెబుతున్నారు.

### ఎవరికి ఎవరు తగ్గకుండా ఫోన్లో ప్రచార పోస్టర్లు..ఫోటోలు..

చిన్నచిన్న క్యాప్షన్ లతో ఓటర్ల మనసులను గెలుచుకునేందుకు శ్రమిసున్నారు. గ్రామములో తిరిగే ప్రచార బృందం ఎలా ఉంటుందో..మొబైల్ ల్లో తిరిగే ప్రచారం కూడా అలాగే ప్రభావం చూపుతుందని అభ్యర్థుల నమ్మకం.దీంతో గ్రామ రాజకీయాలలో సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకు మరింత పెరుగుతుంది.డిజిటల్ వ్యూహాలు..పార్టీ నాయకులు అభ్యర్థులకు ప్రత్యేకంగా సోషల్ మీడియా శిక్షణలు అంది స్తున్నట్లు తెలుస్తుంది.ఏ పోస్ట్ ఎప్పుడు పెడితే బాగుంటుంది..ఏ వీడియో ఓ టర్లపై మంచి ఇంపాక్ట్ కలిగిస్తుంది అన్న దానిపై సూచనలు ఇస్తున్నారు.గ్రామస్తులకు ఇష్టమైన స్థానిక భాష పదజాలం..వాళ్లకు దగ్గరయ్యే భావోద్వేగా వీడి యోలు తయారు చేయాలని మార్గ నిర్దేశనం చేస్తున్నారు.ప్రజలు ఏ విషయా లపై ఎక్కువ స్పందిస్తున్నారు.ఏ పోస్టులు ఎక్కువగా షేర్ అవుతున్నాయి.అ న్న విశ్లేషణలను అభ్యర్థులతో పంచుకుంటున్నారు.ప్రచార వ్యూహాలను డిజి టల్ బృందాలే పర్యవేక్షిస్తున్న సందర్భాలు కూడా పెరుగుతున్నాయి.ఆధునిక గ్రామపంచాయతీ రాజకీయాలలో డేటా ఆధారిత ప్రచారం కొత్తగా చోటు చే సుకుంటుంది.గ్రామాలలో ఇంటింటికి తిరిగే నాయకులు..ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలోను విస్తరిస్తుండడం ఆసక్తికరంగా మారింది.ఎన్నికల వేళ జరిగే బ హిరంగ సభ లాగే సోషల్ మీడియాలో కూడా చురుకు ధనం స్పష్టంగా కనిపి స్తుంది.

అభ్యర్థులు ఒకరి పోస్టులకు.. మరొకరు స్పందిస్తున్నారు.తమ అభివృ ద్ధి పనులను చూపించే వీడియోలతో ప్రజలలో తన ప్రభావాన్ని నిలుపెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.ఓటర్ల మధ్యలో మంచి ఇమేజ్ కోసం కుటుంబ స భ్యుల ఇంటర్వ్యూలు..గ్రామ పెద్దల అభిప్రాయాలు కూడా టైమ్ లైన్ లో పో స్ట్ చేస్తున్నారు.ఇది ఇలా ఉంటే..యువ ఓటర్లు తమ ప్రచారాన్ని అత్యంత ఆ సక్తిగా ఫాలో అవుతున్నారు.ఎవరు వీడియో ఎవరు ఫార్వర్డ్ చేస్తున్నారో..ఎ వరు ఎవరికి లైక్ కొడుతున్నారో చూసే రాజకీయ విశ్లేషకులు కూడా గ్రామాల లో పెరుగుతున్నారు.ఇన్నాళ్లుగా సాంప్రదాయ ప్రచారమే చాలు అనుకునే పంచాయతీలు ఇప్పుడు పూర్తిగా ఆన్ లైన్ అలజడితో మారిపోతున్నాయి.



# పల్లె పోరు రసవత్తరం

సర్పంచ్ పదవే లక్ష్యంగా రాజకీయం

కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ మధ్య తీవ్ర పోటీ

తగ్గేదే లేదంటున్న బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు

చలిని సైతం లెక్కచేయకుండా విస్తృత ప్రచారం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పల్లె పోరు రసవత్తరంగా మారింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా అనంతరం వారి గుర్తులు కూడా కేటాయించడంతో పోటీకి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోవడం, రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ప్రస్తుతం 21 గ్రామపంచాయతీలో ఎన్నిక జరుగుతోంది. 21 గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 64 మంది,142 వార్డులకు 361 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరంతా ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థుల రాజకీయం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా అధికార పార్టీ అయిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులతో పాటు రెబెల్స్ కూడా సర్పంచ్ పోటీకి రంగంలో దిగారు. పాపకొల్లు, పడమట నర్సాపురం, కాకర్ల, బేతాళపాడు, గుండ్లరేవు, మాచినేనిపేట తండా, కరివారిగూడెం, అన్నారుపాడు పలు పంచాయతీల్లో కాంగ్రెస్ రెబల్స్ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ఎవరికి వారే కాంగ్రెస్ పార్టీ మాదే అంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు. సూరారం, కొమ్ముగూడెం పలు పంచాయతీల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు కూడా తమ సత్తాను చాటేందుకు గుండెపుడి, కొత్తూరు పలు గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపి విజయమే లక్ష్యంగా తగ్గేది లేదంటూ ముందుకు సాగుతున్నారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలు కలిసి కొంత మంది సర్పంచ్ అభ్యర్థులను బలపరుస్తున్నారు. పల్లెల్లో స్థానికంగా ఉండే రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు అన్ని పార్టీలు ఆయా గ్రామాల్లో అండగా నిలుస్తూ పోటీ పడుతున్నారు. గుర్తులు కేటాయింపు జరిగిన వెంటనే అభ్యర్థులు ప్రచారం కోసం హడావిడిగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వణికిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా రాత్రి సమయంలో కూడా ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. అనుమతులు తీసుకొని వాహనాలతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభ్యర్థుల పరిధిలో తమ గ్రామాల్లో ప్రచారం కోసం రంగురంగుల పోస్టర్లు తయారు చేసుకొని ప్రచారానికి అనుకూలంగా వాడుతున్నారు. ఊళ్ళల్లో ఎటు చూసినా ప్రతి గల్లీలో ప్రచార గ్రూపులు కనిపిస్తున్నాయి. ఓటర్లను తమ అనుకూలంగా మార్చుకునేందుకు ఇంటింటికి తిరిగి అభ్యర్థులు తమకు ఓటు వేసి గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. గ్రామీణ పల్లె వాతావరణం కావడంతో గ్రామాల్లోని రైతులు, రైతు కూలీలు ఉదయాన్నే పొలం పనులకు వెళుతుంటారు. వీరి సమయానికి అనుకూలంగా తెల్లవారు జామునంచే ప్రచారాన్ని అభ్యర్థులు ప్రారంభిస్తున్నారు. సాయంత్రం అర్ధరాత్రి దాకా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. సర్పంచ్ తో పాటు వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు కూడా గెలుపే లక్ష్యంగా ఖర్చుకు వెనకాడటం లేదు. పలు గ్రామాల్లో ఆర్థిక స్తోమత లేని అభ్యర్థు లు సైతం అప్పులు చేస్తున్నారు. పోలింగ్ తేదీ నాటికి ప్రచారం కోసమే అభ్యర్థులకు లక్షల్లో ఖర్చయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ప్రధానంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి లక్ష్యంగా బలపరుస్తున్న రాజకీయ పార్టీల అండతో పాటు అభ్యర్థుల వ్యక్తిగత బలం కారణంగా పల్లెల్ని పంచాయితీ రాజకీయం కమ్మేసింది.



# వైరా మండల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ దే హవా

వైరా రూరల్ డిసెంబర్ 11 (ప్రభాత వార్త)

వైరా మండలంలో గురువారం నాడు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హవా నడిచింది. కాంగ్రెస్ పార్టీనాలుగు పంచాయితీలు గతంలోఏకగ్రీవంఅయ్యాయి. నారపునేనిపల్లి శీలం వెంకట్ రెడ్డి ఏకగ్రీవం లక్ష్మీపురం నూతి వెంకటేశ్వరరావు ఏకగ్రీవం గోవిందాపురం రంగిశెట్టి కళావతి ఏకగ్రీవం పుణ్యపురం మరియమ్మ కాంగ్రెస్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. మిగిలిన 18 పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ 16 పంచాయతీలు గెలుచుకుంది బిఆర్ఎస్ పార్టీ ఒకటి సిపిఎం పార్టీ ఒకటి గెలుచుకున్నాయి స్టేజి పినపాక రాజు కాంగ్రెస్ ముసలిమడుగు తడికమళ్ళ నాగార్జున కాంగ్రెస్





విప్పలమడక మేడ హేమిమా చక్రపాణి కాంగ్రెస్ లింగన్నపాలెం చెంగల పరశురాముడు కాంగ్రెస్ గరికపాడు లక్కిరెడ్డి నాగలక్ష్మి కాంగ్రెస్ దావాపురం గుడూరు వెంకటరావమ్మ కాంగ్రెస్ గన్నవరం కారుమంచి యేసు కాంగ్రెస్ ఖానాపురం బాలాజీ కాంగ్రెస్ కొండకుడిమ జెర్రీ పోతుల వినోద్ కాంగ్రెస్ రెబ్బవరం వేల్పుల జ్యోతి కాంగ్రెస్ గొల్లపూడి మేడూరి రామారావు గొల్లనపాడు ఆళ్ల వెంకటరావు కాంగ్రెస్ పాలడుగు గద్దల నరసింహారావు కాంగ్రెస్ వల్లపురం హనుమంతరావు కాంగ్రెస్ తాటిపూడి జవ్వాజి అశ్విని కాంగ్రెస్ కొస్తాల మంచాల విజయలక్ష్మి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు బిఆర్ఎస్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సిరిపురం అష్టగుర్తి కంచర్ల అనిత సిపిఎం గెలుచుకుంది మండలంలో మొత్తం 22 పంచాయతీల్లో 20 పంచాయతీలు గెలుచుకొని కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగించింది.

# పల్లె పోరు రసవత్తరం



**సర్పంచ్ పదవే లక్ష్యంగా రాజకీయం**
**కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ మధ్య తీవ్ర పోటీ**
**తగ్గేదే లేదంటున్న బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ అభ్యర్థులు**
**చలిని సైతం లెక్కచేయకుండా విస్తృత ప్రచారం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 11 :** మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా పల్లె పోరు రసవత్తరంగా మారింది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా అనంతరం వారి గుర్తులు కూడా కేటాయించడంతో పోటీకి సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. మండలంలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక గ్రామ పంచాయతీలో ఎన్నిక నిలిచిపోవడం, రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ప్రస్తుతం 21 గ్రామపంచాయతీలో ఎన్నిక జరుగుతోంది. 21 గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 64 మంది,142 వార్డులకు 361 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరంతా ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థుల రాజకీయం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖ్యంగా అధికార పార్టీ అయిన కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులతో పాటు రెబెల్స్ కూడా సర్పంచ్ పోటీకి రంగంలో దిగారు. పాపకొల్లు, పడమట నర్సాపురం, కాకర్ల, బేతాళపాడు, గుండ్లరేవు, మాచినేనిపేట తండా, కరివారి గూడెం, అన్నారుపాడు పలు పంచాయతీల్లో కాంగ్రెస్ రెబల్స్ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. ఎవరికి వారే కాంగ్రెస్ పార్టీ మాదే అంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు. సూరారం, కొమ్ముగూడెం పలు పంచాయతీల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. సిపిఎం, సిపిఐ పార్టీలు కూడా తమ సత్తాను చాటేందుకు గుండెపుడి, కొత్తూరు పలు గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు అభ్యర్థులను ఎన్నికల బరిలో దింపి విజయమే లక్ష్యంగా తగ్గేది లేదంటూ ముందుకు సాగుతున్నారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలు కలిసి కొంత మంది సర్పంచ్ అభ్యర్థులను బలపరుస్తున్నారు. పల్లెల్లో స్థానికంగా ఉండే రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా, ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు అన్ని పార్టీలు ఆయా గ్రామాల్లో అండగా నిలుస్తూ పోటీ పడుతున్నారు. గుర్తులు కేటాయింపు జరిగిన వెంటనే అభ్యర్థులు ప్రచారం కోసం హడావిడిగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వణికిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా రాత్రి సమయంలో కూడా ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నారు. అనుమతులు తీసుకొని వాహనాలతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అభ్యర్థుల పరిధిలో తమ గ్రామాల్లో ప్రచారం కోసం రంగురంగుల పోస్టర్లు తయారు చేసుకొని ప్రచారానికి అనుకూలంగా వాడుతున్నారు. ఊళ్ళల్లో ఎటు చూసినా ప్రతి గల్లీలో ప్రచార గ్రూపులు కనిపిస్తున్నాయి. ఓటర్లను తమ అనుకూలంగా మార్చుకునేందుకు ఇంటింటికి తిరిగి అభ్యర్థులు తమకు ఓటు వేసి గెలిపించాలంటూ వేడుకుంటున్నారు. గ్రామీణ పల్లె వాతావరణం కావడంతో గ్రామాల్లోని రైతులు, రైతు కూలీలు ఉదయాన్నే పొలం పనులకు వెళుతుంటారు. వీరి సమయానికి అనుకూలంగా తెల్లవారుజామునంచే ప్రచారాన్ని అభ్యర్థులు ప్రారంభిస్తున్నారు. సాయంత్రం అర్ధరాత్రి దాకా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలోపడ్డారు. సర్పంచ్ తో పాటు వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు కూడా గెలుపే లక్ష్యంగా ఖర్చుకు వెనకాడటం లేదు. పలు గ్రామాల్లో ఆర్థిక స్తోమత లేని అభ్యర్థులు సైతం అప్పులు చేస్తున్నారు. పోలింగ్ తేదీ నాటికి ప్రచారం కోసమే అభ్యర్థులకు లక్షల్లో ఖర్చయ్యే పరిస్థితి కనిపిస్తుంది. ప్రధానంగా గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి లక్ష్యంగా బలపరుస్తున్న రాజకీయ పార్టీల అండతో పాటు అభ్యర్థుల వ్యక్తిగత బలం కారణంగా పల్లెల్ని పంచాయితీ రాజకీయం కమ్మేసింది.

# మెలకువలు పాటించి వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడును

ఖానాపురం, డిసెంబర్ 11, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయ సాగులో మెలకువలు పాటించి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారిణి కె.అనురాధ అన్నారు . గురువారం రంగాపూర్ గ్రామంలోని మొక్కజొన్న చేల క్షేత్ర పర్యటన చేశారు. రైతులు మొక్కజొన్న విత్తనాలను జంట సాళ్ల పద్ధతిలో విత్తుకొని సాగు చేయాలని తెలిపారు. ఈ పద్ధతిలో, నీరు, ఎరువుల వాడకం తక్కువై అధిక దిగుబడులు వచ్చునని, తద్వారా రైతుకు లాభం చేకూరునని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంటలో కలుపు యాజమాన్యం, పురుగుల, తెగుళ్ల యాజమాన్యం కీలకమని సూచించారు. అలాగే, వారధి మ్యాక్స్, కొత్తూరు రంగాపురం వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులు తమ వరి ధాన్యాన్ని, ప్యాడి క్లీనర్ ద్వారా శుభ్రపరిచి, నాణ్యత ప్రమాణాలకు



అనుగుణమైనటువంటి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు విక్రయిస్తే, రైతుకు లాభం జరుగునని రైతులకు సూచించారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరతలేదని, పంట విస్తీర్ణమును అనుసరించి, పంటలకు సరిపడా యూరియా ప్రభుత్వం అందిస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, శాస్త్రవేత్తలు సూచించిన మేరకే యూరియా మరియు ఇతర ఎరువులను వాడాలని, తద్వారా పర్యావరణం, భూమి,అన్ని జీవరాసులు, మానవుల ఆరోగ్య సమతుల్యత సాధించగలమని తెలిపారు. ఈ పర్యటనలో వ్యవసాయ విస్తరణ అధికారి, ఖానాపూర్ క్లస్టర్ కె. చందన, మండల వ్యవసాయ అధికారి, ఖానాపూర్ బి . శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు




## తాటిపూడి సర్పంచ్ గా ఘన విజయం సాధించిన అశ్విని



వైరా రూరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త )

వైరా గ్రామపంచాయతీ ఎన్నికల్లో తాటిపూడి గ్రామ సర్పంచ్ గా 81 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన జవ్వాజి అశ్విని కి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ నారపనేనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు తాటిపూడి గ్రామ కాంగ్రెస్ నాయకులు తాత నిర్మల తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు





ఖమ్మం డిసెంబర్ 11, ప్రభాత వార్త:

పంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ సందర్భంగా గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్గడే కాళీ చరణ్ సుధామా రావు చింతకాని మండలంలోని పందిళ్లపల్లి, జగన్నాధపురం చింతకాని, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, వైరా మండలంలోని తాటిపూడి, రఘునాధపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్గడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ..ఎన్నికల నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ఖమ్మం జిల్లాలో జరుగుతున్నాయని, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా కట్టుదిట్టంగా నిర్వహణకు అని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 3లో రెండు కొత్త మోటార్ గ్రేడర్ల ప్రారంభం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో 2 కొత్త మోటార్ గ్రేడర్లను జీఎం బి.వెంకటయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మట్లాడుతూ ఓసిపి 3లో ఉత్పాదకతను పెంచేందుకు ఆధునిక యంత్రాలను



సమీకరించడం జరుగుతుందని, ఈ రెండు మోటార్ గ్రేడర్లు ప్రాజెక్టు ప్రగతిని వేగవంతం చేయడంతో పాటు రోడ్డు నిర్మాణం, సైట్ లెవెలింగ్, మైన్ ఆపరేషన్స్ లో నాణ్యతను మరింత మెరుగుపరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజాయ్ మజుందర్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజీఎం రాముడు, ఎస్ఈ సంతోష్, ఓసిపి 3 ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజ!!న, మేనేజర్ భరత్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, బేస్ వర్క్‌షాప్ హెచ్ఓడి రాజశేఖర్, ఇంజనీర్లు డి.శ్రీనివాస్, శివ కోటయ్య, జనార్ధన్, వెల్ఫేర్ ఆఫీసర్ అజీజ్, డోజర్ సెక్షన్ ఫోర్ మాన్స్ అక్రమ్, రాజకుమార్, పిట్ సెక్రటరీలు మహేందర్, కుమారస్వామి తదితరులున్నారు.

# దుమ్ముగూడెం లో ప్రశాంతంగా పోలింగ్...

## 85 శాతం పోలింగ్ నమోదు

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ





ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి మండలంలోని 37 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 5 గ్రామపంచాయతీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మిగతా 32 గ్రామపంచాయతీ లలో సర్పంచులకు వార్డు మెంబర్లకు గురువారం ఎన్నికలను నిర్వహించారు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన పోలింగ్ ప్రక్రియలో మండలంలోని 85 శాతం పోలింగ్ నమోదయింది కాశీనగరం గ్రామపంచాయతీ పోలింగ్ ముగిసిన తరువాత కౌంటింగ్ సమయంలో వార్డు లకు పోటీ చేసిన అభ్యర్థులను అనుమతించకపోవడంతో నిరసన వ్యక్తం చేశారు అలాగే నరసాపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో అంధ వృద్ధ మహిళ ఓటును వేసేందుకు రాగా రిటర్నింగ్ అధికారి ఓటు వేసే విధానాన్ని చూపడంతో అక్కడ అభ్యంతరం వ్యక్తం చేశారు అలాగే పాత మారేడు బాగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులు గుర్తులు బోర్డుపై క్రమ వరసలో లేకపోవడంతో సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు అభ్యంతరాన్ని వ్యక్తం చేయడంతో వాటిని అధికారులు సరిదిద్దారు గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మొత్తం 33,182 మంది ఓటర్లు ఉండగా 28,231 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో వృద్ధులు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన భద్రాచలం సబ్ కలెక్టర్..

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలను భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ సందర్శించి పరిశీలించారు మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో ఎన్నికలు జరుగుతున్న పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు తగిన సూచనలు సలహాలను ఇచ్చారు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ గిరిదావర్ కల్లూరి వెంకటేశ్వర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు



# భద్రాచలంలో పోలింగ్ ప్రశాంతం

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో తొలివిడతలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా సాగాయి. ఒక గ్రామపంచాయతీ





సర్పంచ్, 20 వార్డులకు గాను మొత్తం 10 ప్రాంతాలలో 60 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ తరుణంలో ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ సెంటర్‌లకు చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా భద్రాచలంలో మొత్తం 48.87 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికలు అధికారులు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఫలితాల కొరకు లెక్కింపు కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు స్థానిక డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఫలితాలు గురువారం వచ్చే సరికి గురువారం అర్ధరాత్రి ఇవ్వనున్నట్లు సమాచారం.

# తాళ్ళగొమ్మూరు గ్రామ సర్పంచ్ గా కృష్ణవేణి

సారపాక ప్రభాత వార్త :

బూర్గంపాడు మండలం తాళ్లగొమ్మూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా






టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి గెలుపొందారు. గురువారం జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో హోరాహోరీగా పోలింగ్ జరగాయి. మొత్తం 889 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా 393 ఓట్ల మెజారిటీతో కృష్ణవేణి గెలుపొందారు. ఈ తరుణంలో బిఆర్ఎస్ శ్రేణుల ఆనందోత్సవాలు అంబరాన్నంటాయి. అదేవిధంగా సమీప గ్రామపంచాయతీ అయిన కోయగూడెంలో కూటమి అభ్యర్థి కొండమ్మ 161 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ తరుణంలో కూటమి శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు.

# రామయ్య సేవలో వైస్ ఛాన్సిలర్

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం విశాఖపట్నంలోని డీ.ఎస్.నేషనల్ లా యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ డీ.సూర్యప్రకాశరావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు వచ్చిన ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ తరుణంలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అధికారులు శ్రీస్వామి వారి పట్టువస్త్రాలు, మహాలడ్డూ ప్రసాదం, శ్రీస్వామి వారి కళ్యాణ అక్షతలు అందజేశారు.






# రెండో సారి విజయం సాదించిన ఇర్పా ఉభారీ మెజార్టీ నమోదు

చర్ల,డిసెంబర్ 11,( ప్రభాతవార్త )

చర్ల మండలం సి.కత్తిగూడెం పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయి సర్పంచ్ బరిలో నిలిచారు.మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ( వర్గం)ఇర్పా వసంత్ వర్గాల మధ్య హోరాహోరీగా గెలుపు కోసం ప్రయత్నాలు చేయగా అనుస్యంగా ఇర్పా వసంత్ వర్గం వార్ ఒన్ సైడ్ అయ్యింది.ఎనిమిది వార్డు సభ్యులతోపాటు సర్పంచ్ అభ్యర్థి ఘన విజయాన్ని సాధించారు.గత పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన ఇర్పా ఉమ రెండవసారి కూడా విజయం సాదించి పంచాయతీ లో పాగా వేసింది.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ ఉమా ప్రభాతవార్త తో మాట్లాడుతూ నా విజయానికి కృషిచేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# నాల్గవసారి సర్పంచ్ గా ఎన్నికైన సరియం రాజమ్మ

దుమ్ముగూడెం. ప్రభాతవార్త

దుమ్ముగూడెం మండలంలో ఆసక్తికరంగా ఫలితం కోసం ప్రజలు ఎదురుచూసిన లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోటీల్లో సిపిఎం బలపరిచినసరియం రాజమ్మ నాలుగవసారి సర్పంచ్ గా విజయం సాధించింది సిపిఎం పార్టీ కార్యకర్తగా ఐద్వా నాయకురాలుగా పార్టీలో పనిచేసిన రాజమ్మ 2006 సంవత్సరంలో లక్ష్మీనగరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేసి మొదటిసారి ఎన్నికయింది మూడుసార్లు సర్పంచ్గా గెలిచిన రాజమ్మను నాలుగవసారి కూడా ఆ పార్టీ లక్ష్మీనగరం పంచాయతీలో బరిలో దింపింది హోరా హోరీగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మడకం ఐశ్వర్య పై రాజమ్మ 23 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది దీంతో సిపిఎం పార్టీ మద్దతు దారుల్లో ఆనందం వెల్లువిరిసాయి అందరితో చనువుగా ఉంటూ అందరి సర్పంచిగా పేరుగాంచిన రాజమ్మ నాలుగోసారి విజయం సాధించడం రికార్డుగా ఉంది గ్రామపంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపించినందుకు గ్రామ పంచాయతీ ఓటర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు అలాగే మండల హెడ్ క్వార్టర్ అయిన లక్ష్మీనగరం గ్రామపంచాయతీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె అన్నారు



# విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదుభద్రాచలం సిఐ నాగరాజు

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా గెలిచిన అభ్యర్థులు ఎటువంటి ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడానికి వీలులేదని భద్రాచలం సిఐ నాగరాజు చెప్పారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ర్యాలీలు, సమావేశాలు నిర్వహించవద్దని సూచించారు. దీన్ని అతిక్రమించి ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని చట్టానికి లోబడి ఉండాలని సూచించారు.



# సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘంలో చేరికలు

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

సింగరేణి పరిధిలోని సత్తుపల్లిలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం జేవీఆర్ ఓసీ ముఖ్య కార్యకర్తల సమావేశం శ్యామ్ సుందర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో యూనియన్‌లోకి చేరికలు జరిగాయి. హెడ్ వార్మన్ అజయ్, చంద్రశేఖర్, ఈపీ ఆపరేటర్ ఎ. సుబ్బారావు, జీప్ సతీష్ కుమార్, అసిస్టెంట్ చైర్మన్ వినయ్ లు యూనియన్‌లో చేరిన సభ్యులకు నాయకులు స్వాగతం తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. బీఎంఎస్ బలోపేతం అయితేనే సింగరేణిలో ప్రతి కార్మికుడి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, నిస్వార్థంగా, రాజకీయాలకు అతీతంగా పనిచేసే ఏకైక సంఘం బీఎంఎస్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంలో పి. మాధవ నాయక్ మాటా్లడుతూ... ఎన్నికల విధుల్లో పాల్గొనే సింగరేణి కార్మికులకు, డ్రైవర్లు, ఎస్ అండ్ పీసీ సెక్యూరిటీ గార్డ్ తదితరులను "ఓడి"గా పరిగణించి, వారికి టీఏ, డీఏ లను కంపెనీ నిబంధనల ప్రకారం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ప్రతిసారి ఈ సమస్య ఉత్పన్నమవు తున్నప్పటికీ, యాజమాన్యం తాత్కాలిక చర్యలతోనే వ్యవహరిస్తుందని, దీన్ని శాశ్వతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందువల్ల యాజమాన్యం వెంటనే సర్క్యులర్ విడుదల చేసి, ఎన్నికల విధుల్లో పాల్గొనే కార్మికులందరినీ "ఓడి"గా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్య పునరావృతమవడానికి గుర్తింపు సంఘం



ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసి చేతగానితనం కారణమని, దీనివల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, ఇటీవలి నాగపూర్లో 6, 7, 8 తేదీల్లో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ తరగతులలో లేబర్ కోడ్స్, సిఎంపిఎఫ్, కంపెనీ ఉత్పత్తి–ఉత్పాదకత, ఆర్థిక పరిస్థితులపై జరిగిన చర్చలను ఈ సమావేశంలో ముఖ్య కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టి. పవన్ కుమార్, కృష్ణారెడ్డి, బి.రామ్ సింగ్, వినయ్, మొగిలి పాకబిరవి, వి. నాగ ప్రసాద్, యు. శ్యామ్ సుందర్, డి నాగేశ్వరరావు, వినయ్, జే. క్రాంతి, ఐత రవి, ఎం.వి.చారి, ఓ. సత్యనారాయణ, డి. వెంకటేశ్వర్లు, ఎం. సురేష్, అజయ్, బి. సురేష్, రాజేష్, బి. శ్రీనివాస్, వీ. మోహన్, జి. సతీష్ కుమార్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## తొలి విడత పంచాయతీ పోలింగ్

### పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం క్రైమ్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** జిల్లాలో తొలి విడత పంచాయతీ పోలింగ్ జరిగే మండలాల్లో ఏడు గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ నకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను తెలుసు కుంటూ ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. అశ్వాపురం మండలం ఆనందపురం ,మణుగూరు మండలం సమితి సింగారం, బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి, బిపిఎల్ పాఠశాల, సారపాక మజీద్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల అనంతరం భద్రాచలం పంచాయతీలోని ప్రభుత్వ బీఈడీ కళాశాల, నన్నపునేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదలగు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. మొదటి దఫా పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ విధులను నిర్వర్తించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# సింగరేణి దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

**కొత్తగూడెం, డిసెంబర్ 11 ప్రభాతవార్త:**



సింగరేణి ప్రధాన కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారము కార్పొరేట్ పరిధిలోని అధికారులతో ఈనెల 23న కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు నిర్వహించే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భముగా కార్పోరేట్ పరిధి లోని డిపార్ట్మెంట్స్ వారు సింగరేణి దినోత్సవ వేడుకల సందర్భముగా ప్రకాశం స్టేడియం నందు ఏర్పాటు చేయబోయే స్టాల్స్, ఇతర ఏర్పాట్ల గురించి డిపార్ట్మెంట్ల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. సింగరేణీయులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే సింగరేణి దినోత్సవ కార్యక్రమానికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదే విధముగా హెడ్ ఆఫీస్ ను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అందుకు అవసరమయిన అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ గారితో పాటు బి.సీతారామమ్, ఏసిఎంఓ ఎం.ఉష,ఏజిఎం(ఈ ఎం) ఎస్.వి.మురళీధర రావు, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, వై.వి.ఎల్.వరప్రసాద్, డిజిఎం(సేఫ్టీ) వివిఎస్వివిఎస్ఆర్ శాస్త్రి, డిజిఎం (ఈ ఎం) వర్క్ షాప్ ఎం.రాజ శేఖర్, డిజిఎం(జియాలజీ) ఎం.రాజ్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, డిజిఎం(ఐటి) ఎం.శ్రీనివాస రావు, మేనేజర్(ఫారెస్ట్రీ) ఆర్.బి.డేవిడ్ అభిలాష్, సంబంధిత డిపార్ట్మెంట్ ల అధికారులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు పృధ్వీరాజ్ ఎంపిక

### క్రీడాకారుడికి పెద్దల నుంచి ఆర్థిక సహాయం



**రుద్రంపూర్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** విశ్వమాత మదర్ తెరిసా సేవా సంస్థ అధ్యక్షులు గూడెల్లి యాకయ్య ఆధ్వర్యంలో జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారుకి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ గ్రామానికి చెందిన పొన్నాల పృథ్వీరాజ్ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. 47వ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ క్రీడలో ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు పశ్చిమ బెంగాల్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. దాతలు 17 వేలు నగదును అతని అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ అంతోటి. నాగేశ్వరరావు, పలువురు మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ఉండి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్ష వ్యక్తం చేశారు ఇదే స్ఫూర్తితో ని క్రీడల్లో రాణించి ఊరికి రాష్ట్రానికి దేశానికి పేరు వచ్చేలాగా ఆడి గెలవాలని ఆకాంక్షించారు పలువురు గ్రామస్తులు పృథ్వీరాజ్‌కు అభినందనలు తెలిపారు. క్రీడాకారుడికి జోసఫ్ రాజ్ , అంతోటి నాగేశ్వరరావు పదివేల రూపాయలు, కిరణ్ 2000, లలిత్ కుమార్, గోపాల్ మెడికల్, చెరిపెల్లి నాగరాజు, ప్రవీణ్ 4000 రూపాయలు, నాగేశ్వరరావు 500, గౌతం 400 రూపాయలు మొత్తం కలిపి 17 వేల రూపాయలు క్రీడాకారులకు అందజేశారు.

# తెలంగాణ జాగృతి నియోజకవర్గ ఇంచార్జిగా నమ్మి జగదీష్

### ఐటి విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సముద్రాల క్రాంతి కుమార్



**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** తెలంగాణ జాగృతి కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జిగా నమ్మి జగదీష్, ఐటి విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సముద్రాల క్రాంతి కుమార్ నియమితులయ్యారు. వీరిని నియమిస్తున్నట్లు కవిత గురువారం ప్రకటించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెంకు చెందిన నమ్మి జగదీష్ ను నియోజకవర్గ జాగృతి నూతన అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల జాగృతి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి భద్రాద్రి జిల్లా అధ్యక్షులుగా తమకు అవకాశం కల్పించిన జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తమకు ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని నమ్మి జగదీష్, సముద్రాల క్రాంతి కుమార్ తెలిపారు. ప్రజా సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామని తమపై ఉంచిన నమ్మకంతో బాధ్యత అప్పగించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# జూలూరుపాడులో కన్నుల పండుగగా అయ్యప్పల ఇరుముడి

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 11:**



మండల కేంద్రంలోని జూలూరు పాడు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హరిహరసత్తులు అయ్యప్ప స్వామి మాలధారుల ఇరుముడి పూజ మహోత్సవం గురువారం కన్నుల పండుగగా జరిగింది. జూలూరు పాడు గుండెపుడి కొత్తూరు వినుభావ నగర్ గ్రామాలకు చెందిన 19 అయ్యప్ప స్వామి మాలదారులు ఇరుముడి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గురుస్వాములు అనుమళ్ల భద్రయ్య స్వామి, నేరెళ్లకుంట శ్రీనివాస శర్మ స్వామి ఆధ్వర్యంలో జరిగింది. ఇరుముడి పూజా కార్యక్రమానికి మాలధారుల కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగముడి నాగేశ్వరరావు స్వామి, నున్న రంగారావు స్వామి, ఇజ్జాడ మురళి స్వామి, ఇంజం శ్రీనివాసరావు స్వామి, అనుమల అశోక్ స్వామి, పుల్లకండం రవికృష్ణ స్వామి, గాదె కృష్ణ స్వామి, పోలుదాసు విజయబాబు స్వామి, గాదె నవీన్ స్వామి, సత్యనారాయణ స్వామి, కొండ ప్రవీణ్ స్వామి, ఎల్లంకి రజనీకాంత్ స్వామి, గుండెపిన్ని గోపాలరావు స్వామి పలువురు ఇరుముడితో అయ్యప్ప స్వామి సన్నిధికి శబరిమలకు బయలుదేరి వెళ్లారు.

# నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం

## హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం

**చంద్రుగొండ ప్రభాతవార్త** గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత ఎన్నికల పోరుకు నేటి సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రచార ఘట్టం ముగియనుంది. సార్వత్రిక ఎన్నికలను తలపించేలా కొనసాగిన ప్రచార పర్వం గ్రామాల్లో హోరెత్తించింది. తమ పార్టీ మద్దతుదారులను గెలిపించుకునేందుకు గ్రామ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు పది రోజులపాటు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయడం ద్వారా చెమటోడ్చారు. గ్రామాలపై పట్టు సాధించాలన్న లక్ష్యంతో అధికార విపక్షాలన్నీ తామై అభ్యర్థులను నడిపించే ప్రయత్నం చేశాయి. పంచాయతీ ఎన్నికలు గతంకంటే అత్యంత వ్యయ భరితంగా మారాయని అభ్యర్థుల్లో అనేకమంది ఆవేదన వ్యక్తం చేసే రీతిలో ఎన్నికల పోరు కొనసాగుతోంది. గ్రామాభివృద్ధికి తాము చేయనున్న కృషి గురించి ఎన్నికల ప్రణాళిక రూపంలో మైకుల ద్వారా ప్రచారాన్ని హోరెత్తించారు. తమకు మద్దతు ఇస్తున్న పార్టీ నేతల అండదండలు ఉన్నాయన్న అర్థాన్ని సూచించేలా ఎన్నికల ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు, గ్రామాల అభివృద్ధితో పాటు గ్రామానికి కల్పించనున్న మౌలిక వసతులపై ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నేడు శుక్రవారం సాయంత్రం 5 గంటలతో ప్రచార పర్వం ముగియానుంది. పోలింగ్‌కు రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు అభ్యర్థులు తమదైన రీతిలో ప్రలోభాల పర్వానికి తెరతీశారు. ఓటర్లను ఆకట్టుకునే విధంగా కొందరు అభ్యర్థులు గ్రామాల్లో తమ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. పదిరోజులపాటు జరిగిన ఎన్నికల ప్రచార ప్రక్రియలో కాంగ్రెస్, బీఆర్ఎస్, టిడిపి, బిజెపి, సిపిఎం, సిపిఐ, మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్, వార్డు అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, జిల్లా, నేతలు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.





# అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలి

### జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ గా సింగరేణి రెస్క్యూ జట్లు...

### అభినందనలు తెలియజేసిన సీఎండీ ఎన్.బలరామ్


**కొత్తగూడెం, డిసెంబర్ ll ప్రభాతవార్త:** నాగ్పూర్ లో జరిగిన ఆల్ ఇండియా స్థాయి మైన్స్ రెస్క్యూ పోటీలలో పురుషుల జట్టు ఛాంపియన్ షిప్ తో పాటు మహిళల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి మొత్తం మీద 20 బహుమతులను కైవసం చేసుకోవడం చాలా గొప్ప విషయమని ఇదే స్ఫూర్తితో త్వరలో జాంబియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలో కూడా సింగరేణి రెస్క్యూ జట్లు తమ సత్తా చాటాలని సీఎండీ ఎన్.బలరామ్ తన అభినందనలు తెలిపారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సింగరేణి రెస్క్యూ టీం జట్లతో మాట్లాడి అభినందనలు తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థ లో ఏర్పాటు చేసిన మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం జరిగిన అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగరేణి ప్రతిష్టను దేశ వ్యాప్తం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సింగరేణి రెస్క్యూ జట్లు సాధించిన విజయాలను వివరించారు. 54వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలలో సింగరేణి మెన్స్ టీం మొదటి బహుమతిని మరియు ఛాంపియన్షిప్ ను, మహిళా జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించిందని, ఇంకా పురుషుల జట్టు రెస్క్యూ రిలే లో థియరీలో, ఫస్ట్ ఎయిడ్ లో రెస్క్యూ అండ్ రికవరీలో



ప్రథమ స్థానాన్ని సాధించిందని వివరించారు. సింగరేణి మహిళా జట్టు ఫస్ట్ ఎయిడ్ లో ప్రథమ స్థానాన్ని సాధించడంతోపాటు వివిధ విభాగాల్లో ఇతర బహుమతుల్ని సాధించిందని అలాగే ఉత్తమ రెస్క్యూవర్ గా సింగరేణికి చెందిన గాయత్రి చల్లా ప్రథమ బహుమతిని సాధించిందని ఉత్తమ కెప్టెన్ గా కృష్ణవేణి బహుమతిని అందుకున్నారని పేర్కొన్నారు. మొత్తం 36జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయని, వీటిలో సింగరేణి జట్టు మొత్తం మీద అత్యధికంగా 20 బహుమతులను సాధించటం చరిత్రలో ఇదే ప్రథమం అని పేర్కొన్నారు. అలాగే బహుమతులు పొందిన అందరినీ ఆయన ప్రత్యేకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ బి.వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ టి.శ్రీనివాస్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వర్, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి రెస్క్యూ జట్టు సభ్యులను అభినందించారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథ పురం గ్రామంలో వెలసి యున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో గురువారంను పురస్కరించుకొని దేవస్థాన కార్య నిర్వాహణాధి కారి శ్రీమతి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించ బడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 14 నుండి పవిత్రోత్స వాలు ప్రారంభం.. శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు దేవాలయ పవిత్రత కొరకు మరియు భక్తుల సర్వశ్రేయస్సు కొరకు మార్గశిర మాసంలో బహుళ దశమి నుండి ద్వాదశి వరకు ఈనెల 14 ఆదివారం నుండి 16 వ తేదీ మంగళవారం వరకు 3 రోజులపాటు అమ్మవారికి"పవిత్రోత్సవములు" ఎ.ఎన్.కె. సంతోష్కుమార్ శర్మ ఋత్వికుల బృందం, ఖమ్మం వారిచే అత్యంత వైభవంగా నిర్వహించబడును. భక్తులందరు ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నారు.



# కొప్పుల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఎడవల్లి కృష్ణ

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల రమేష్ ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. అనివార్య కారణాలచేత అందుబాటులో లేని ఎడవల్లి గురువారం కొప్పుల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షులు ఫారెస్ట్ చారి,కొత్తగూడెం నియోజకవర్గం సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్ మరియు స్థానికులు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# విజయ నర్సింగ్ హోంను తనిఖీ చేసిన డిఎమ్అండ్ హెచ్ఓ

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ పాల్వంచలోని విజయ నర్సింగ్ హోమ్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ఆయన క్రింది సూచనలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవల ప్రైస్ లిస్ట్ ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని, ల్యాబ్‌లో నిర్వహించే రక్తపరీక్షల ధరల జాబితా కూడా రిసెప్షన్ వద్ద ఉంచాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల పేర్లను కూడా స్పష్టంగా ప్రదర్శించాలని, వాడే వైల్స్ మూత తొలగించిన వెంటనే, వాటిపై తేదీ మరియు సమయం తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. కాన్పులు నిర్వహించే గదులను శుభ్రంగా ఉంచి, అవసరమైన మందులను తగిన విధంగా నిల్వ చేయాలి. ఆసుపత్రి నిర్వహణలో కనుగొన్న అసమానతలు మరల పునరావృతం కాకూడదని డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిప్యూటీ పిఎంఒ మోహన్ పాల్గొన్నారు.



# నేను మీ బిడ్డను... ఆశీర్వదించండి

### అభివృద్ధి పథంలో పంచాయతీని నడిపిస్తా

### ప్రచారంలో దూసుకుపోతున్న బానోత్ కేస్లీ



**రుద్రంపూర్ డిసెంబర్ ll ప్రభాతవార్త** నేను మీ బిడ్డని మీ మధ్యలో ఉంటూ మీకు రావలసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల కోసం పోరాటం చేసే నాకు మీ ఓటు ద్వారా ఆశీర్వదించి అత్యధిక మెజార్టీని అందించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కోరారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మరింత ముందుకు దూసుకుపోతున్నారు ప్రజలకు హామీలు ఇస్తూ తన ఓటును అభ్యర్థిస్తున్నారు. ప్రజలే తనకు దేవుళ్ళని పంచాయతీ అభివృద్ధి తన అంతిమ లక్ష్మమంటూ వెల్లడించారు ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు వీరబాబు, నిమ్మల రాజు, నిమ్మల సాగర్, పరమేష్, ఎర్ర రవి, బాచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఒక అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తా

## బాణాపురం సర్పంచ్ అభ్యర్థి తేజావత్ సునీల్



ముదిగొండ(ప్రభాత వార్త):

బాణాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిఆర్ఎస్-సిపిఎం-టిడిపి పార్టీలు బలపరిచిన అభ్యర్థి తేజావత్ సునీల్ ఇంటింటి ప్రచారంలో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గ్రామ అభివృద్ధి కోసమే తన ఉద్యోగాన్ని వదిలి ఎలక్షన్లో పోటీ చేస్తున్నట్లు సునీల్ అన్నారు. "సర్పంచ్‌గా ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాను" అని గ్రామస్తులను అభ్యర్థించారు. అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు ఆశీర్వాదం తనకు శక్తినిస్తుందని పేర్కొన్న ఆయన, విద్యావంతుడిగా గ్రామ పెద్దల మన్ననలు పొందిన నాయకుడిగా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు తనకు అవకాశమిస్తే గ్రామంలోనే ఉండి, నిష్పక్షపాతంగా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తేజావత్ సునీల్ ఇంటింటి ప్రచారంలో హామీ ఇస్తున్నారు.

# సిపిఎం కంచుకోటను కొల్లగొట్టిన కరివేద సుధాకర్

## నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం



బోనకల్, ప్రభాతవార్త:

మండలం నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి కొంగల శ్రీనివాసరావు సర్పంచిగా 200 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత నారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించడం వెనక కరివేద సుధాకర్ పాత్ర చాలా ఉన్నదని గ్రామస్తులు చెబుతున్నారు. ఇటీవల నారాయణపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలను కరివేద సుధాకర్ కాంగ్రెస్‌లో చేర్పించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ సొంత గ్రామమైన నారాయణపురంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయటం కరివేద సుధాకర్ రాజకీయ చతురతకి నిదర్శనం అంటున్నారు. ఈ సందర్భంగా కరివేద సుధాకర్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాయన్నారు.

# మండలంలో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు

**.కాంగ్రెస్ 17. టిఆర్ఎస 5, కాంగ్రెస్ రెబల్స్ 3.ఎర్రుపాలెం,**

ప్రభాతవార్త డిసెంబర్ 11 :మండలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి.ఎరుపాలెం మండలంలో 31 గ్రామపంచాయతీలకు గాను ఆరు గ్రామపంచా యతీలు ఏకగ్రీవం అయ్యాయి.కాగా 25 గ్రామ పంచాయతీ సర్పంచుల ఎన్నికకు అభ్యర్థులు పోటీపడ్డారు. తమ అదృష్టాలను పరీక్షించుకునేందుకు ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు తమ బలాబలాలను ప్రదర్శించి శక్తి వంచన లేకుండా విజయం కోసం కృషి చేశారు.గురువారం జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ లుగా గెలిచిన అభ్యర్థులు ఎర్రుపాలెం గ్రామపంచా యతీ సర్పంచుగా నండ్రు అశ్విని కాంగ్రెస్ రెబల్, తెల్లపాలెం సర్పంచ్ తిప్పాబత్తిన రోజా కుమారి కాంగ్రెస్,బంజర వేమిరెడ్డి అన్నపూర్ణ కాంగ్రెస్, వెంకటాపురం బొగ్గుల గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్, రాజుపాలెం గురజాల మరియమ్మ టిఆర్ఎస్, టిడిపి కూటమి, నరసింహాపురం శీలం రామకోటి రెడ్డి టిఆర్ఎస్, బుచ్చిరెడ్డిపాలెం గూడూరు లాలయ్య టిఆర్ఎస్,పెద్ద గోపవరం లక్కిరెడ్డి చెన్నమ్మ కాంగ్రెస్ రెబల్, బనిగండ్లపాడు బలుసు పాటి జయరాజు కాంగ్రెస్, రాజుల దేవరపాడు పాశం అనూష కాంగ్రెస్,మాము నూరు షేక్ పెద్దబాబు సాహెబ్ కాంగ్రెస్,లక్ష్మీపురం తల్లపరెడ్డి నాగిరెడ్డి కాంగ్రెస్,అయ్యవారి గూడెం కాలసాని నాగరాజు కాంగ్రెస్, భీమవరం వంగల నాగేశ్వరరావు కాంగ్రెస్, విద్యానగర్ కోట వజ్రమ్మ కాంగ్రెస్,గుంటుపల్లి గోపవరం వేల్పుల బెంజిమెన్ టిఆర్ఎస్, ఇనగాలి గొల్లమండల అన సూర్య కాంగ్రెస్, ములుగుమాడు గంటా తిరపతమ్మ కాంగ్రెస్,సకిన వీడు చింతిరాల ఇమ్మెలమ్మ కాంగ్రెస్, తక్కెళ్లపాడు ముక్కర రామకృష్ణా రెడ్డి కాంగ్రెస్,మీనవోలు కోట కన్నమ్మ కాంగ్రెస్, పెగళ్లపాడు కాకర్లపూడి అనిల్ కాంగ్రెస్,రేమిడిచర్ల కాపు వరప్రసాద్(స్టాలిన్) కాంగ్రెస్ రెబల్, రామాపురం కొల్లు లక్ష్మి (బిఆర్ఎస్),కొత్తపాలెం జానకి సాంబశివరావు కాంగ్రెస్, సర్పంచ్ లుగా విజయాన్ని సాధించారు.ఏకగ్రీవమైన పంచాయితీలు జమలాపురం తుళ్లూరు నిర్మల కుమారి ఇండిపెండెంట్, చొప్పకట్లపాలెం బొగ్గుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్,గట్ల గౌరవరం బండ్ల రాణి కాంగ్రెస్,రామన్నపాలెం వేమిరెడ్డి పరమేశ్వరి కాంగ్రెస్,కాచవరం షేక్ ఫాతిమాబి కాంగ్రెస్,కండ్రిక భూక్య రాము కాంగ్రెస్ ఏకగ్రీవమయ్యారు.

# మధిర మండలంలో కాంగ్రెస్ హవా

మధిర డిసెంబర్ 11 ప్రభాతవార్త

తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల హవా కొనసాగింది. 27 గ్రామ పంచాయతీలలో సైదలిపురం సిద్దినేనిగూడెం పంచాయతీలు కాంగ్రెస్ పక్షాన ఏకగ్రీవం కాగా మిగిలిన 25 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. రాజకీయ పార్టీల గుర్తులు లేకుండా నిర్వహించిన ఎన్నికల్లో ప్రత్యక్షంగానే అధికార ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ టిఆర్ఎస్ తో పాటు రెండు వామపక్ష పార్టీలు తెలుగుదేశం బిజెపి జనసేన తమ అభ్యర్థులను బరిలో నిలిపాయి. రిజర్వేషన్ల ప్రాతిపదికన గ్రామాలలో అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచనలో కొంతమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే సర్పంచ్ రెబల్ అభ్యర్థులుగా పోటీ చేయడంతో పరోక్షంగా టిఆర్ఎస్ పార్టీకి వార్డులు, సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ఓటమిపై ప్రభావం చూపింది. కాగా గ్రామాల్లో పట్టున్న కాంగ్రెస్ నాయకులు రిజర్వేషన్లు తమకు సానుకూలంగా లేకపోయినప్పటికీ తమ అనుచరులను అభ్యర్థులుగా నిలిపి వారిని గెలిపించేందుకు సాయ శక్తుల కృషి చేయడం జరిగిందని చెప్పవచ్చు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క ప్రచారం నాయకుల సమన్వయం పార్టీ అభ్యర్థుల గెలుపుకు దోహదపడిందని చెప్పవచ్చు.ఖమ్మంపాడు మాటూరుపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయగా, మాటూరుపేట సర్పంచ్ గా చిలువేరు పూర్ణమ్మ 774 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షం సిపిఐ పోటీ చేసిన మల్లారం కాజీ పురం రెండు స్థానాలను ఆ పార్టీ కోల్పోగా, మల్లారం సిపిఎం పార్టీకి, ఖాజీపురం కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ఉన్న మాజీ ఉపసర్పంచ్ ఆయేషా కమల్ గెల్చుకున్నారు. అల్లినగరం పంచాయతీని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తెలుగుదేశం పార్టీ గెలుచుకొని ఉనికిని చాటుకుంది. బిజెపి పార్టీ బయ్యారం గ్రామంలో నాలుగు వార్డులను మాత్రమే గెలుచుకోగా, జనసేన మాటూరు గ్రామం లో ఒక వార్డుకు మాత్రం పరిమితమైంది. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల కమిటీ అధ్యక్షుడు జవ్వాజీ ఆనందరావు (రేణుక వర్గం) నాయకత్వంలో ఇల్లూరు గ్రామపంచాయతీ ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మండలంలో పెద్ద గ్రామపంచాయతీగా ఉన్న సిరిపురం లో ఉత్కంఠ పోరుకు కొనసాగింది. వంగవీడు గ్రామంలో 3 ఓట్లతో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిచినట్లు అధికారులు ప్రకటించగా రీకౌంటింగ్ కు కాంగ్రెస్ కోరింది. రీకౌంటింగ్ లో రెండు ఓట్ల మెజార్టీ రావడంతో తిరిగి మరో రీ కౌంటింగ్ చేయాలని కాంగ్రెస్ పట్టు పట్టడంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరికి కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు ఓట్ల మెజార్టీతో వంగవీడులో గెలుపొందారు.మొత్తం 27 పంచాయతీల్లో కాంగ్రెస్ 18 టిడిపి 1 సిపిఎం 1 టిఆర్ఎస్ 6 గెలుచుకోగా సిరిపురం ఫలితం తేలాల్సి ఉంది. మధిర మండలంలో గెలిచిన సర్పంచ్ ల వివరాలు 1. సోమా అనురాధ !!దేశినేని పాలెం (కాంగ్రెస్)2. వెంకటాపురం !!పరుచూరి హరినాథ్ (కాంగ్రెస్)3. బయ్యారం !!చిలకబత్తిని కళ్యాణ్ చక్రవర్తి (కాంగ్రెస్)4. రామచంద్రాపురం!! మేదరమెట్ల లీల (కాంగ్రెస్) 5. తొండల గోపవరం!! కన్నా సాహెబ్ (కాంగ్రెస్)6. కృష్ణాపురం !!భూక్యా నాగేశ్వరరావు (కాంగ్రెస్)7. నక్కలగరుబు !!సంపసాల రామకృష్ణ (కాంగ్రెస్)8. మాటూరు పేట !!చిలివేరు పూర్ణమ్మ (కాంగ్రెస్)9. మహాదేవపురం !!వాసిరెడ్డి నాగేశ్వరావు (బిఆర్ఎస్)10. అల్లి నగరం!!ఆవుల కృష్ణకుమారి (టిడిపి) 11. ఇల్లూరు !!చేకూరి ఆదిలక్ష్మి (రేణుక వర్గం)12. మల్లారం!! మందడపు లక్ష్మి (సిపిఎం)13. కాజీపురం!! షేక్ ఆయేషా కమల్ (కాంగ్రెస్) 14. చిలుకూరు!! కొంకిమళ్ళ సునీల్ (కాంగ్రెస్)15. ఖమ్మంపాడు !!బట్ట అంజన బాబు (కాంగ్రెస్) 16. వంగవీడు !!సిద్దిపోగు ప్రసాద్ (కాంగ్రెస్)17. జాలిముడి!! శీలం కోటేశ్వరి (బిఆర్ఎస్)18. రొంపిమళ్ల !!బాజినేని మల్లేశ్వరి (బిఆర్ఎస్)19. ఆత్కూర్!! ఖమ్మం పాటి స్వాతి (బిఆర్ఎస్) 20. రాయపట్నం!! కంచం గోపి (బిఆర్ఎస్)21. మాటూరు!! రాయబారపు పుల్లారావు (బిఆర్ఎస్)22. నిదానపురం వెంపటి రత్నకుమారి (కాంగ్రెస్)23. దెందుకూరు పగిడిపల్లి శ్రీనివాసరావు (కాంగ్రెస్)24. నాగవరప్పాడు భీమనబోయిన ఈశ్వరమ్మ (కాంగ్రెస్)25.సైదలిపురం, నెల్లూరు ధనలక్ష్మి (కాంగ్రెస్ ఏకగ్రీవం)26.మర్లపాడు!! వేల్పుల వెంకటరావమ్మ (కాంగ్రెస్ ఏకగ్రీవం.)





# గెలుపే లక్ష్యంగా సంధ్యానాయక్ విస్తృత ప్రచారం

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తేజావత్ సంధ్యా నాయక్ గెలుపును లక్ష్యంగా పెట్టుకుని పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటూ, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. వార్డు సభ్యుల అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, మహిళలు సంధ్యానాయక్ తరఫున ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలను అవగాహనతో గ్రహించి వాటి పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే వచ్చే ఐదేళ్లపాటు గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తానని సంధ్యా నాయక్ ఓటర్లకు ధైర్యం చెబుతున్నారు. ప్రజల్లో ఒకరిగా ఉండి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరేలా అండగా ఉంటానని అన్నారు.

# గర్లపాడు గ్రామ సర్పంచ్‌గా తాతా లక్ష్మీనారాయణ విజయం

బోనకల్, ప్రభాతవార్త :



మండలం గర్లపాడు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో తాతా లక్ష్మీనారాయణ 98 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కుప్పయ్య వరికుటి పై స్పష్టమైన ఆధిక్యంతో గెలిచిన లక్ష్మీనారాయణ గారి విజయం గ్రామంలో ఆనందాన్ని నెలకొల్పింది. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు చేరువై గ్రామ అభివృద్ధి పట్ల తన ప్రణాళికలను వివరించిన తాతా లక్ష్మీనారాయణకు గ్రామస్థుల నుండి భారీ మెజారిటీ లభించింది. విజయానంతరం ఆయన గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

# మండలం రామాపురం గ్రామంలో మందా మంగమ్మ సర్పంచ్‌గా విజయం

బోనకల్, ప్రభాతవార్త



: మండలం రామాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందా మంగమ్మ, దిశిల్ పార్టీ అభ్యర్థి మేకల రామకృష్ణ పై 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. తీవ్ర పోటీ నేపథ్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజల మద్దతు పొందిన మందా మంగమ్మ స్పష్టమైన ఆధిక్యంతో ముందంజలో నిలిచి, చివరకు సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ పనులకు ప్రాధాన్యత ఇస్తానని కొత్త సర్పంచ్ మందా మంగమ్మ పేర్కొన్నారు. గ్రామస్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# భూదాన్ పోచంపల్లి ఎలయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ముస్కూరి నరసింహ

భూదాన్ పోచంపల్లి,డిసెంబర్11, ప్రభాత వార్త:

మున్సిపల్ కేంద్రంలోని దాసన్న ఫంక్షన్ హాల్ లో లయన్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ముస్కూరి నరసింహ, ప్రధాన కార్యదర్శిగా రాపోలు వేణు, కోశాధికారిగా కర్నాటక నరసింహ, ఉపాధ్యక్షులుగా బండారు లక్ష్మయ్య, రామిడి యాదిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా దుద్యాల రామకృష్ణ, కోఆర్డినేటర్ మంగళపల్లి రమేష్, రామిడి నరేందర్ రెడ్డి, గంజి బాలరాజ్, రచ్చ భాస్కర్, కూరపాటి స్వామి, ఏలే హరి శంకర్, సీత భాస్కర్, డైరెక్టర్లుగా కేసారం బాల్ రెడ్డి,వనం మనోహర్, సంగెం నవీన్, కుడికాల రామ్ నర్సింహ, రామిడి వెంకట్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, బొద్దుల పాండు, సిద్ధ గోని రాజ మల్లేష్ ఎన్నికవ్వడం జరిగింది.

# నైతిక విలువలేని రాజకీయం నీకు అవసరమా.?

**ఓట్ల కోసం విలువలు పోగొట్టుకోకండి...**
**జెవిఎస్ చౌదరి వ్యాఖ్యలను ఖండన...**
**రామాంజనేయ కాలనీ సర్పంచ్ అభ్యర్థి సరిత ఠాగూర్**

చుంచుపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

నైతిక విలువలేని రాజకీయం నీకు అవసరమా.? నువ్వు విద్య సంస్థలు నిర్వహిస్తూ ఇలాంటి మాటలు మాట్లాడటం నీకు సరి కాదు అంటూ కాంగ్రెస్ నాయకుడు జెవిఎస్ చౌదరి వ్యాఖ్యలపై రామాంజనేయ కాలనీ సర్పంచ్ అభ్యర్థి సరిత ఠాగూర్ ధ్వజమెత్తారు. తాను అవినీతి అక్రమాలకు పాల్పడి పంచాయతీ



సొమ్ముతో 50 ఎకరాల భూమి కొనుగోలు చేసి వెంచర్లు వేశానని, అవినీతి ఆరోపణలు చేయడం సరి కాదని, నైతిక విలువలేని రాజకీయం నీకు అవసరమా అంటూ నిప్పులు చెరిగారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీ విద్యాసంస్థల్లో నువ్వు నేర్పే విలువలు ఇవేనా అని ప్రశ్నించారు. విలువలతో కూడిన రాజకీయం చేయండి. విద్యాసంస్థలు నడిపించేవారు విధంగా దిగజారుడు మాటలు మాట్లాడడం సరికాదు. నైతిక విలువలు కచ్చితంగా ఉండాల్సిందే. తాము కూడా ఉన్నత చదువులు చదువుకున్నామని, ఏదో ఆశించి రాజకీయాల్లో రావడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇతరులను దూషించేలా మాట్లాడడం సరికాదని హితవు పలికారు. తప్పుడు మాటలు మాట్లాడడం సరి కాదని నేను సిద్ధంగా ఉన్నానని, అదే 50 ఎకరాల భూమి నా పేరు మీద ఉంటే రామాంజనేయ కాలనీ పంచాయతీ ప్రజలకు ఇచ్చేస్తానని మాట హామీ ఇచ్చారు. దిగ జారుడు మాటలు మాట్లాడ వద్దని అన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం పదవిలో ఉన్నప్పుడు ప్రజలను దోచుకున్నారు

**దోచుకుని దాచుకోవడం కోసమే పదవి**
**ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకుడు జీవిస్ చౌదరి ధ్వజం**

చుంచుపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

పంచాయతీలు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ అభ్యర్థుల ద్వారానే అది సాధ్యమవుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జెబిఎస్ చౌదరి స్పష్టం చేశారు. చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గతంలో పనిచేసిన సర్పంచ్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ప్రజల సొమ్మును దోచుకొని వెంచర్లలో పెట్టి 50 ఎకరాల భూమి కొనుగోలు చేశారని అన్నారు దోచుకొని దాచుకోవడానికి వారు పరిధిలోకి వస్తున్నారు అని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు ఇలాంటి రాజకీయ నాయకులను దగ్గర కూడా రానీయకూడదని పంచాయతీని అభివృద్ధి చేస్తానని చెప్పి ప్రజల సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేసి తనప్రయోజనం కోసమే పాకులాడుతూ ఉన్న నాయకులను ఓట్ల ద్వారా ఓడించాలని కోరారు మీ అందరికీ అండగా మంత్రి పొంగులేటి




ఉన్నారని, ఏ సమస్య వచ్చిన ఆయన పరిష్కరిస్తారని చెప్పారు. మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుని నాయకులకు ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని అన్నారు. ప్రజలు విజ్ఞలతో ఆలోచించి మార్పు కోరుకుంటున్నారని ఖచ్చితంగా కాంగ్రెస్ నాయకులు గెలిచి తీరుతారని చెప్పారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలెం పంచాయితీ

**91.10శాతం పోలింగ్ నమోదు**
**ఎన్నికల సరళిని పరిశీలించిన కలెక్టర్, సీపీ**
**బద్యాతండాలో ఉద్రిక్త పరిస్థితి.**
**టాస్ లో పుకానీతండాను కైవసం చేసుకున్న కాంగ్రెస్**

ఖమ్మం అర్బన్,డిసెంబర్11(ప్రభాత వార్త)

ఖమ్మం నియోజకవర్గం ఏకైక మండలం రఘునాథపాలెంలో గురువారం జరిగిన మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గంటలకు అధికారులు పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. తీవ్రమైన చలిని సైతం లెక్కచేయకుండా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టారు. మొత్తం 37 పంచాయితీలకు గానూ 5పంచాయితీలు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే. మిగిలిన 32పంచాయితీలకు అధికారులు ఎన్నికలను నిర్వహించారు. ఈ పంచాయితీలకు గానూ 108 మంది సర్పంచ్ల అభ్యర్థులు పోటీలో నిలిచారు. పోలింగ్ సంధర్భంగా ఉదయం 7.30గంటల నుంచే కేంద్రాలు కిక్కిరిసి కన్పించాయి. బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు చెందిన అభ్యర్థులు ఆటోలు, ఇతర వాహనాల ద్వారా ఓటర్లను కేంద్రాల వద్దకు తరలించారు. పంచాయితీల్లో సర్పంచ్, వార్డు సభ్యులకు 50శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడంతో ఈ ఎన్నికల్లో ఓటింగ్లో పురుషులతో సమానంగా మహిళలు ఓటింగ్ పాల్గొనడం విశేషం. ప్రధానంగా కొత్తగా ఓటు వేసే యువతీ, యువకులు ఉత్సహంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక పోలీస్ బంధోబస్తును ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాల్లో బంధోబస్తు ఏర్పాటుతో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. 32 పంచాయితీలకు గానూ 91.10శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల సరళిని తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, సీపీ సునీల్ దత్తు చిమ్మపూడి, మంచుకొండ, వి వెంకటాయపాలెం కేంద్రాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించారు. బూడిదంపాడు ఎన్నికల కేంద్రంలోకి నడవలేని వృద్ధులు, వికలాంగులకు సంభందించిన వాహనాలకు పోలీసులు అనుమతివ్వకపోవడంతో ఓటర్లు కొంతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫలితాల అనంతరం ఎన్నికల అధికారులు గెలిచిన అభ్యర్థులకు గెలుపు ధృవపత్రాలను అందజేశారు. కాగా బద్యాతండా ఒక ఓటు తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికీ ప్రకటన ఆలస్యం చేయడంతో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎన్నికల కేంద్రం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కేంద్రం వద్ద ఉద్భక్ష పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. అనంతరం బిఆర్ఎస్ గెలిచినట్లుగా ప్రకటించారు. పుకానీతండా పంచాయితీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీకి సమాన ఓట్లు రావడంలో టాస్ వేయడంతో కాంగ్రెస్ అభ్యర్థి మూడ్ చిన్నా పేరు రావడంతో గెలిచినట్లుగా ప్రకటించారు.

## రఘునాథపాలెం విజేతలు వీరే

**37 పంచాయతీలకు 5 కాంగ్రేసు ఏకగ్రీవం**
**20 కాంగ్రేస్, 12 బీఆర్ఎస్ విజయం**

ఖమ్మం అర్బన్ డిసెంబర్ 11(ప్రభాత వార్త)

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గం ఏకైక మండలం రఘునాథపాలెంలో టీఆర్ఎస్ హవా కొనసాగింది. గురువారం జరిగిన మొదటి విడత పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అనేక గ్రామ పంచాయితీలకు కైవసం చేసుకుంది. అధికార పార్టీకి గట్టిపోటీని అందించింది. మండలంలోని 37 పంచాయితీలకు గానూ 5 పంచాయితీలకు కాంగ్రేస్ పార్టీ ఏకగ్రీవంగా సొంతం చేసుకోగా మిగిలిన 32 గ్రామ పంచాయితీలకు గురువారం ఎన్నికలు జరిగాయి. అందులో 12 పంచాయితీలను టీఆర్ఎస్ తన ఖాతాలో వేసుకొని విజయదుంధుబి మోగించింది. ఎన్నికలు జరిగిన 32పంచాయితీల్లో 12పంచాయితీలను గులాభీ పార్టీ గెలుచుకుంది. 20పంచాయితీలను కాంగ్రేస్ గెలుచుకున్నాయి. కాగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల అధికారుల నుంచి ధృవీకరణ పత్రాలను అందుకున్నారు.

## గిర్నిబావి ఎరువుల షాపుల ఆకస్మిక తనిఖీ

దుగ్గొండి,డిసెంబర్11,ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావిలో ఎరువుల షాపుల ను మండల వ్యవసాయ శాఖ అధికారి గాజుల శ్యాం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ రిజిస్ట్రర్ రైతులకు అమ్మే రసీదు పుస్తకాలను పరిశీలించారు. క్రయవిక్ర యాలు జరిగిన వెంటనే రైతులకు తప్పకుండా బిల్లు ఇవ్వాలన్నారు. ఎరువులనుఎంఆర్పిధరలకు అమ్మాల న్నారు.కాలంచెల్లిన ధరలకు అమ్మాల న్నారు.కాలంచెల్లిన మందులు విక్రహించవద్దని అ న్నారు.ధరల పట్టికలను షాపుల ముందు రాయా లన్నారు.ఎరువులను అధిక ధరలకు అమ్మి తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు.

## నందాతండా నా ఊరు... ఊరి ప్రజలు నావాళ్లు.. ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా.. నందాతండా సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం కత్తెర గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్ధన ..



చుంచుపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

మండలంలోని నందాతండా గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులు.. వాళ్ల అభివృద్ధి నా బాధ్యత.. అభివృద్ధి ఒక్కటే కాదు, వ్యక్తిగతంగా కూడా



సుదీర్ఘకాలంగా ఊరి ప్రజలకు ఉపయోగపడుతున్నా.. ఆశీర్వదిస్తారనే అభిప్రాయంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశా.. గెలిపిస్తే అహర్నిశలు కృషి చేస్తానని నందా తండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం నాయక్ అన్నారు. నందాతండా అభివృద్ధి కోసం కష్టపడతా అంటున్నారు. డ్రైనేజీ లేని వీధుల్లో డ్రైన్లు కట్టిస్తానని, రోడ్డు లేని వార్డుల్లో సిసి రోడ్లు నిర్మిస్తానని, గ్రామంలోని అన్ని వార్డుల్లో సోలార్ లైట్లు వేయిస్తానని, మహిళల కోసం వృత్తి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయిస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, చదువుకున్న యువకులు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తానని, రైతుల కోసం విత్తన విక్రయ కేంద్రం మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని, స్థలం లేని పేద కుటుంబాలకు ప్రభుత్వ స్థలం కల్పించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి నిరుద్యోగులకు తక్కువ అద్దెతో గదులు ఇస్తానన్నారు.. పాడి పరిశ్రమ, కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు సబ్సిడీతో ప్రభుత్వ కల్పిస్తానన్నారు... కత్తెర గుర్తుపై ఓటు వేసి తనతో పాటు గ్రామంలోని అన్ని వార్డుల్లో పోటీ చేసే తన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని విజ్ఞప్తి చేశారు.

## అనూష గెలుపు ఖాయం...

**అఖండ మెజార్టీ నిచ్చేందుకు ఎదురుచూస్తున్న ఓటర్లు**
**ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి అనూ ష**



రుద్రంపూర్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గౌతమ్ పూర్ పంచాయతీ అభ్యర్థిని బానోత్ అనూష గెలుపు ఖరారు అయినట్లు తెలుస్తోంది పంచాయతీలోని



ఓటర్లంతా అనూషకే మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అభ్యర్థి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ఓటర్లను వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని చెప్తున్నారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇస్తున్నారు. పట్టబద్రులు రాలైన తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్, గోపు కుమారస్వామి, వెంకటరమణ, అబ్బులు, సుబ్బారెడ్డి, రాజేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి.

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
### 14 సంవత్సరాల బాలికలకు
### క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలి





ఖమ్మం వైద్య విభాగం, డిసెంబర్ 11(ప్రభాత వార్త)హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...ప్రజారోగ్య దృష్ట్యా హెచ్.పి.వి. వ్యాక్సిన్ అత్యంత కీలకమని, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వైకల్ క్యాన్సర్ నివారించడానికి బాలికలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం వుందని, చికిత్స వ్యయ భారాన్ని, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు. ఆంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్ ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ అనే పుస్తకం చదివితే క్యాన్సర్ చరిత్ర, దాని పురాతన మూలాలు, శాస్త్రీయ పురోగతి, (శస్త్రచికిత్స, కీమోథెరపీ) భవిష్యత్తు అవకాశాలను అర్థం చేసుకునే అవకాశం వుందని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా సర్వయికల్ క్యాన్సర్ బాలికలలో రాకుండా నివారించవచ్చని, అందుకోసమే ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడానికి లైన్ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా కలిసి పని చేయాలని అన్నారు.

హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలని, కొత్త వ్యాక్సిన్ వస్తున్నప్పుడు ప్రజల్లో భయాలు ఉంటాయని, వాటిని దూరం చేయాలని, అపోహలు వద్దని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ను అన్ని జిల్లాలకు పంపిస్తుందని, ఈ లోపు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. మునిసిపాలిటీ, గ్రామ పంచాయితీ, ఐ.సి.డి.ఎస్. రెవెన్యూ, మెడికల్ డిపార్ట్మెంట్ ల సంయుక్త కార్యాచరణ మొదలవుతుందని, మీడియా ద్వారా, ఇన్ఫ్లుయెన్స్ పీపుల్ ద్వారా మంచి వాస్తవమైన సమాచారం చేరవేయాలని, రాష్ట్రంలోనే మన జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు మాట్లాడుతూ.. నేటి నుండి హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఓరియేంటేషన్ కార్యక్రమం మొదలయ్యిందని, క్రమంగా అందరికి ఓరియేంటేషన్ ఇస్తామని, చాలా సందర్భాల్లో శరీరం దీనిని దానికదే ఇమ్యూనిటీని ఏర్పాటు చేసుకుంటుందని అన్నారు. దీని నివారణకు వ్యాక్సిన్లు, పరిశుభ్రత ముఖ్యమని, నోరు, గొంతు, క్యాన్సర్ లను కూడా నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.వో. దీక్షా రైనా, డిప్యూటీ. డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం. నరేందర్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి. డా. కృపా ఉషశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. ప్రదీప్ బాబు, డా. అరుణాదేవి, డా. ప్రతాప్ సంపత్ కుమార్, డబ్ల్యూ.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. మురారీ, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, కమ్యూనిటీ మొబిలైజర్ రఘురామ్, పి.హెచ్.సి. డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 16 నుంచి ధనుర్మాసోత్సవములు



**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వైష్ణవాలయాల్లో ఈనెల 16 నుంచి ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నందున ఆలయాలను ముస్తాబు చేశారు.ఖమ్మం జిల్లాలో గల శ్రీవైష్ణవ (విష్ణుమూర్తి) ఆలయాలలో అతి పురాతన మరియు ప్రాచీనమైన ఆలయం ఖమ్మం 3టౌన్ లో గల రంగనాయకులగుట్టపై కొలువై ఉన్న కరిగిరి శ్రీలక్ష్మీ రంగనాథస్వామి వారి దేవస్థానం. ఈ ఆలయములో శ్రీరంగనాథస్వామి వారు స్వయంభు:గా, శయనమూర్తిగా పాలకడలిలో శ్రీమహావిష్ణువులా భక్తులకు దర్శనమివ్వడం విశేషం. ఈనెల 16 నుండి ధనుర్మాసం సందర్భంగా శ్రీరంగనాథస్వామి సన్నిధిలో నెల రోజులపాటు ప్రతిరోజు ఉదయం తిరుప్పావై ప్రబంధ సేవాకాలం, అండాళ్ అమ్మవారి పల్లకి సేవ, తదుపరి పాశుర విన్నపం సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం మొదలగు కార్యక్రమములు జరుగును.21 రోజులపాటు జరిగే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవములలో భాగంగా ఈనెల20 నుండి మొదటి పదిరోజులు పగల్ పత్తు ఉత్సవములు,ఈనెల 30 "వైకుంఠ ఏకాదశి"(ముక్కోటి) సందర్భంగా తెల్లవారుజామున 2 గంటలకు ప్రత్యేక అభిషేకం, 430 గంటలకు కోవెలసేవ 530 గంటలకు ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా కన్నులపండుగగా జరుగును. సాయంత్రం 530 గంటల నుండి రాపత్తు ఉత్సవములు నిర్వహిస్తారు ఈనెల 31 ద్వాదశి సందర్భంగా అన్నప్రసాద వితరణ జరుగును.జనవరి 1 న శ్రీ పుష్ప యాగం జనవరి3 న కుత్తు దీపోత్సవంజనవరి 8 న 108 మంగళహారతులు మంగళశాసన పాశురం లక్ష తులసి పూది.11.01.2026 కూడారోత్సవం 108 గిన్నెలతో స్వామివారికి పాయసం నివేదన.ది.14.01.2026 భోగిరోజున "గోదా శ్రీరంగనాథుల కళ్యాణముఖీ వైభవంగా జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు తెలిపారు.

# బాలోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శన హోరు

### ఆకట్టుకున్న బాలల
### జానపద నృత్యాల జోరు

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 11 ప్రభాతవార్త;**







ఖమ్మం నగరం బాలోత్సవం రెండో రోజు గురువారం కార్యక్రమంలో పిల్లల జానపద నృత్యాల జోరుతో ఆకట్టుకున్నారు.. ఖమ్మం మంచి కంటి భవన్లో బాలోత్సవాలు నిర్వహిస్తున్నారు 30 స్కూల్స్ నుండి విద్యార్థులు రకరకాల వేషధారులై అత్యంత హుషారుగా డ్యాన్స్ లు వేస్తు సందడి చేసారు. ఉదయం 9 గంటల నుండి చిన్నారులు బాలోత్సవంలో జరిగే జానపద నృత్యాలు, వేస్టు ఫ్రమ్ బెస్ట్, స్పెల్ బి, కథల పోటీలు మరియు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటేషన్స్ లో తమ తమ ప్రతిభను కనపరచారు.. ఈ సందర్భంగా జరిగిన సభలో బాలోత్సవం కన్వీనర్ వై శ్రీనివాసరావు మాట్లాడుతూ డిసెంబర్ 12 శుక్రవారం మధ్యాహ్నం బహుమతి ప్రదానం జరుగుతుంది అన్ని స్కూల్స్ విద్యార్థులు ఈ రెండు రోజుల కార్యక్రమాలు జయప్రదం చేసినట్లు ముగింపు సభను కూడ జయప్రదం చేయాలని కోరారు.. విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ ఇవ్వబడుంతుదని తెలియ చేసారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో ఆయా రంగాలకు చెందిన నిపుణులు జడ్జిలుగా వ్యవహారించారు. కె హిమబిందు కూచిపూడి వెంకటేష్, శ్రీదేవి, డాక్టర్ ప్రశాంతి, రౌతు రవి,లలిత, జయశ్రీ, కాంపాటి బాలు, లారెన్స్, భరత్, జక్కంపూడి స్వర్ణ, సమత, రాజ్యలక్ష్మి, శివన్నారాయణ, కె కవితా రాణి, స్వప్న,బండారు రమేష్,బి రవి, సీత,బిజ్జమయ్య మరియు గాయత్రి తదితరులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.. బాలోత్సవ నిర్వహాక కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.**

జిల్లాలో జరుగుతున్న తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఓటర్లు ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఒంటి గంట వరకు వచ్చి క్యూలైన్‌లో ఉన్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించారు ఎన్నికల అధికారులు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షించారని అన్నారు. ఓట్ల లెక్కింపు పక్రియ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎక్కువ మందిని ఉండకుండా చర్యలు తీసుకున్నారు. ప్రశాంతంగా వున్న గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులను ముందుస్తుగానే 6వేల మందికి పైగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

## భూపాలపల్లి వ్యక్తికి అన్నం పౌండేషన్లో సేవలు



**ఖమ్మం అర్బన్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త)**

భూపాలపల్లి అటవి ప్రాంతంలో మద్దిస్థిమితం లేక తిరుగుతున్న ఒక మగమద్దిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని అన్ని తనై సపరిలు చేసి వారి బందులకు అప్పగించిన అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు. వివరాలకు వెళ్తే ఈనెల అన్నం పౌండేషన్ సేవలో భాగంగా మధ్యప్రదేశ్ రాష్ట్రం వెళ్లి తిరిగి వస్తుండగా తెలంగాణ రాష్ట్రం భూపాల్ పల్లి జిల్లా భూపాల్ పల్లి కాలేశ్వరం అటవీ ప్రాంతంలో 35 సంవత్సరాల గుర్తుతెలియని మగ వ్యక్తి మతిస్థిమితం కోల్పోయి నడవలేని స్థితిలో నడుస్తుండగా అన్నం ఫౌండేషన్ ఆ వ్యక్తి దుస్థితిని చూసి అతన్ని చేరదీసి భూపాల్ పల్లి పోలీసుల ముందు హాజరు పరచగా భూపాల్ పల్లి పోలీస్ వారు ఇతను మతిస్థిమితం కోల్పోయి ఏమీ చెప్పకుండా అడవి ప్రాంతంలో తిరుగుతున్నాడని పోలీస్ వారి సమాచారం మేరకు భూపాల్ పల్లి నుండి ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి తరలించారు. అతనికి సఫారియలు చేసి మంచి మనిషిగా మార్చిన అనంతరం అతన్ని విచారించగా సికింద్రాబాద్ లాల్ బజార్ శాస్త్రి నగర్ కు చెందిన వ్యక్తిని తన పేరు శేఖర్ వారి కుటుంబం వివరాలు తెలపడంతో ఇంటర్నెట్ ద్వారా సికింద్రాబాద్లోని తిరుమలగిరి పోలీసు వారికి సమాచారం అందచేశారు.అక్కడి పోలీసు బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు ఖమ్మం అన్నం ఫౌండేషన్ కి చేరుకున్నారు.శేఖర్ ని ఖమ్మం టూ టౌన్ పోలీస్ సమక్షంలో శ అప్పగించారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన పంచాయతీ ఎన్నికల సమరం.

**రెండు పోలింగ్ కేంద్రాలలో రీ కౌంటింగ్ నిర్వహించిన అధికారులు.**

**ప్రశాంత వాతావరణంలో ముగిసిన స్థానిక ఎన్నికలు.**

*పినపాక,ప్రభాతవార్త,డిసెంబర్ 11.*

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మొదటి విడతలో మండల పరిధిలోని గ్రామపంచాయతీలకు గురువారం పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కొన్ని గ్రామపంచాయతీలో ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ వాపక్ష పార్టీల మద్దతు ఉన్న అభ్యర్థులు గట్టి పోటీని ఇచ్చారు. మండల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎన్నికల్లో భాగంగా పాత రెడ్డిపాలెం,జగ్గారం, కృష్ణాపురం గ్రామపంచాయతీల సర్పంచ్ అభ్యర్థుల సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అదే గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ అభ్యర్థులుగా ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గెలుపొందిన అభ్యర్థులలో టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కనితి సుమలత,అమరారం పంచాయతీసర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి కొట్టెం శోభారాణి,మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి ఇర్ప సాంబశివరావు, భూపాలపట్నం పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి తోలేం స్వప్న,బోటిగూడెం పంచాయతీ సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి నూపా బాపనమ్మ గెలుపొందారు.ఉప్పాక పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి మట్ట బాబురావు,ఎల్చిరెడ్డిపల్లి సర్పంచ్ గా కోర్స విజయలక్ష్మి గెలిచారు.పినపాక పంచాయతీ సర్పంచ్ గా అరిగెల అలివేలు విజయం సాధించారు.వెంకటరావుపేట గ్రామ పంచాయితీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థి సుతారి సింధూజ విజయం సాధించి 8 వార్డులకు 8 వార్డులు కైవసం చేసుకుంది.సింగిరెడ్డిపల్లి సర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి పండా ముక్తేస్వరావు గెలుపు సాధించారు.తోగ్గూడెం పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పూనెం వెంకటేష్ విజయం



సాదించారు.సీతంపేట సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి పోతినేని శివశంకర్ విజయం సాధించారు.పొట్లపల్లి పంచాయతీ సర్పంచ్ గా పార్టీ అభ్యర్థి మద్దెల సమ్మయ్య గెలుపొందారు.గడ్డంపల్లి సర్పంచ్ గా బిఆర్ఎస్ అభ్యర్థి పడిగా కృష్ణవేణి గెలుపొందారు.చెగర్శల పంచాయతీ సర్పంచ్ గా బి ఆర్ఎస్ అభ్యర్థి భాగ్యలక్ష్మి విజయం సాధించారు.సీతారాంపురం పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి కటబోయిన అనిత గెలుపొందారు.దనాగినేపల్లి పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి గుండాపు అర్జున్ విజయం సాధించారు.జానంపేట పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూనెం ఉమామహేశ్వరి 12 వార్డులను పూర్తిగా గెలుచుకొని గెలుపొందారు.ఏడూళ్ళ బయ్యారం సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి వాగుబోయిచంద్రరావు 600 ఓట్ల మెజార్టీతో గెలిచారు.పాండురంగపురం పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ అభ్యర్థి ఇసం భవతి గెలుపొందారు.మండల పరిధిలోని 23 పంచాయతీలలో అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన పంచాయతీలతో కలుపుకొని 15 పంచాయతీల సర్పంచ్ లను గెలుచుకున్నారు.అదేవిదంగా ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 6 పంచాయతీలను గెలుచుకున్నారు.ఒక పంచాయతీ ని బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థి గెలుపొందారు.మరో పంచాయతీ సర్పంచ్ ను స్వతంత్ర అభ్యర్థి గెలుచుకుంది.గురువారం జరిగిన స్థానిక సర్పంచ్ వార్డు ల ఎన్నిక ప్రక్రియ పూర్తయింది.

## ఉత్తమ హరిత గృహముల పోటీలకు ధరఖాస్తులు ఆహ్వానం..

**మణుగూరు ఏరియా డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్**

*మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 11:*

ఈ నెల 23న సింగరేణి దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పిని కాలనీ, బంగ్లాస్ ఏరియాలోని కంపెనీ క్వార్టర్స్ నందు ఉత్తమ హరిత గృహములకు ఈ నెల 19 ఉదయం 10 గంటల నుండి ఉత్తమ గృహాల ఎంపిక కొరకు కమిటీ సభ్యులు కాలనీలలో పర్యటించనున్నారని ఏరియా డీజీ ఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలిపారు. ఆయన గురువారం విలేకరుల తో మాట్లాడారు. ఈ కమిటీ వారు పచ్చదనం పరిశుభ్రతతో కళకళ లాడే ఉద్యోగుల గృహాలలో అత్యుత్తమమైన ఎంపిక చేసిన వాటిలో ఉత్తమ, కన్సోలేషన్ బహుమతులను సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల వేదికపై ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయబడుతుందని, కావున ఆసక్తి గల ఉద్యోగులు తమ యొక్క పేర్లను ఈ



18 లోపు జిఎం కార్యలయంలోని పర్యావరణ విభాగం పర్యావరణ అధికారి జే శ్రీనివాస్ రావుకు (ద్ధి వ్ని: 8332974977) వద్ద నమోదు చేసుకోవలసినదిగా ఆయన తెలిపారు. స్టాల్స్ కొరకు ధరఖాస్తుల ఆహ్వానంసింగరేణి దినోత్సవ వేడుకలు ను పురస్కరించుకొని పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించబడనున్న సింగరేణి దినోత్సవం సందర్భంగా తినుబండారాలు, వివిధ రకాల స్టాల్స్ ను కంపెనీ నిబంధనలకు అనుగుణంగా పెట్టుకొనుటకు ఆసక్తి గల వ్యాపార వర్గాల వారు తమ దరఖాస్తులను ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా తమ దరఖాస్తులను జిఎం కార్యలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు అందజేసి తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా డిజిఎం (పర్సనల్) శ్రీ ఎస్. రమేష్ గురువారం తెలిపారు

## ప్రశాంతం ముగిసిన పంచాయితీ ఎన్నికలు

**కేవలం 36.85!! ఓటింగ్ నమోదు**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 11*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన తొలివిడత పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మణుగూరు మండలంలో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గురువారం నిర్వహించిన ఎన్నికల్లో మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల లో 36.85!! మాత్రమే ఓటింగ్ నమోదు అయింది.148 బూత్ ల ఏర్పాటు తో భారీ బందోబస్తు నడుమ ఎన్నికల నిర్వహణ జరుగగా మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయితీ సమితిసింగారం ప్రధాన ఎన్నికల కేంద్రం వద్ద అధికార, విపక్ష పార్టీల మధ్య చిన్న వాగ్వివాదం మినహా మండల వ్యాప్తంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ ముగిసింది. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ,ఆయన సతీమణి ప్రమీల తో కలిసి తన సొంత పంచాయితీ సమితి సింగారం లో జూనియర్ కాలేజీ లో ఏర్పాటు చేసిన తన వార్డు పోలింగ్ కేంద్రం లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని 14 పంచాయితీ లలో మొత్తం 36480 మంది ఓటర్లు ఉండగా వారిలో కేవలం 13443 మంది ఓటర్లు



తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కూనవరం గ్రామ పంచాయితీ లో అతి స్వల్ప ఓటింగ్ 20!! నమోదు కాగా,అత్యధికం 70!!పోలింగ్ కట్టుమల్లారం పంచాయతీ లో నమోదు జరిగింది. ఎన్నికలు ముగిసిన వెంటనే బ్యాలెట్ బాక్స్ లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాలకు తరలించారు. మధ్యాహ్నం 2 గంటలనుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యింది.






## . మణుగూరులో పర్యటించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

*మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 11*

:మణుగూరులో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం పర్యటించారు. ఈ పర్యటన లో భాగంగా అయ మణుగూరు జడ్పీ హైస్కూల్ ల్లో ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ పాటి నాగ బాబు తదితరులు పాల్గొన్నారు.






## దుమ్ముగూడెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు..

*దుమ్ముగూడెం. ప్రభాతవార్త*

దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలకు గాను ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి మిగిలిన 32 గ్రామపంచాయతీ లకు గురువారం ఎన్నికలు నిర్వహించారు ఈ ఎన్నికల్లో వివిధ పార్టీలు మద్దతుతో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఏకగ్రీవం అయిన పంచాయతీలతో సహా కాంగ్రెస్ మద్దతు తో .13 సిపిఎం మద్దతు తో.. 7సిపిఐ మద్దతు తో..4బి ఆర్ ఎస్ మద్దతుతో..5ఇండిపెండెంట్ లు..9సర్పంచులు విజయం సాధించారు..కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన అభ్యర్థులు గంగోలు.. మడకం రోజా బట్టిగూడెం..ముర్రం విజయశ్రీగౌరవరం ..శ్యామల రవివర్మ కాశీనగరం ..మట్ట వెంకటేశ్వరరావు కొత్తదంతనం.. పొడియం సుబ్బారావు ములకపాడు.. .పర్షిక తులసమ్మ నారాయణరావుపేట ...కల్లూరి ఆదినారాయణ పైడిగూడెం... కంగాల వెంకటేష్ పెద్దనల్లబెల్లి... మడకం సారక్క రామచంద్రునిపేట.. కంగాల నాగయ్య సుబ్బారావుపేట ...తెల్లం లలిత డబ్ల్యూ ఎల్ రేగుబల్లి.. పూనెం విజయకుమారి చిన్న నల్లబెల్లి... తునికి జయరావుసిపిఎం బలపరిచి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు అంజుపాక.... కొమరం శాంతమ్మ లక్ష్మీ నగరం... సరియం రాజమ్మ మహాదేవపురం.. కొరస లింగరాజు ప్రగల్లపల్లి... తుర్రం నవీన్ రామారావుపేట ..సోడి శ్రీనివాసరావు సిపిఐ బలపరిచి గెలిచిన సర్పంచులు ఆర్లగూడెం... పాయం వెంకటేష్ బి కొత్తగూడెం.. కుంజ ప్రమీల నరసాపురం... కుంజ కనకరత్నం తూరుబాక... అజ్మీర శైలజ బి ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లుచిన్నబండిరేవు ...మడకం జోగయ్య లచ్చిగూడెం .. శీలం కమమారాయిగూడెం ..ఆపక అశ్విని పర్ణశాల.. వాగే ఖాదర్ బాబుపాతమారేడుబాక... గుండి రవి ఇండిపెండెంట్ లు అచ్యుతాపురం.. కురసం రవిచింతగుప్ప.. గట్టుపల్లి పార్వతిదెబ్బ నూతల.. తామ బాలరాజు కొత్తపల్లి ...కొరస దుర్గమ్మ నడికుడి... జగిడి పాలమ్మ సింగవరం.. నూపా నాగలక్ష్మి కొత్తూరు .... కట్టం నాగరాజు కమలాపురం... ధనలక్ష్మి కోయనర్సాపురం... కొరస అర్జున్



## ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

**ఇల్లందుఅర్బన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త**

:గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరిగేలా సహకరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రబాను కోరారు. గురువారం మండలంలోని సీతానగరం గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని కోరారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని పేర్కొన్నారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని స్పష్టం చేశారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు



జరుపుకోవాలని, ఎక్కడ శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసుల సూచనలను పాటించాలని కోరారు. ముఖ్యంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు, సమావేశాలకు గాని అనుమతి లేదని, గమనించి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సై సమ్మి రెడ్డి, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ వార్షిక రక్షణ పక్షోత్సవములు



**ఇల్లందు అర్బన్, డిసెంబర్ 11, ప్రభాత వార్త:**

సింగరేణి సంస్థలో 56 వ వార్షిక రక్షణ పక్షోత్సవములు 2025, ఇల్లందు ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో గురువారం జరిగిన వార్షిక రక్షణ పక్షోత్సవములు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్.దామోదర్ రావు జీ.ఎం సెంట్రల్ వర్క్ షాప్, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొన్నారు. ముందుగా రక్షణ జెండా ఆవిష్కరించి, అధికారులు ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయి0చారు. జి.యం. వి.కృష్ణయ్య మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు అంటే ఒక వారం రోజులు మాత్రమే కాదు నితం జివితలో ఈ పని చేసిన రక్షణతో చేయాలి వర్షాకాలం లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పనిచేసేటప్పుడు రక్షణతో చేయాలి అని అన్నారు.అనంతరం ఎన్.దామోదర్ రావు మాట్లాడుతూ ఒక్కరూ ఇంటి నుండి వచ్చేటప్పుడు హెల్మెట్ ధరించాలని, వర్క్ ప్రారంభించే ముందు పి.వి.ఈ. కిట్టు, ధరించి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో ప్రమాద నివారణ ప్రతిజ్ఞ ప్రతిరోజు చేయాలని, ఎస్.ఓపి. ఎస్.ఎం.పీ. ప్రతిరోజు ఆచరణలో ఉంచుకోవాలని తెలియజేశారు. అనంతరం పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన వారికి స్పాట్ గిఫ్ట్ ఇవ్వటం జరిగింది. టెక్నీషియన్లకు, సూపర్వైజర్స్ ఇన్చార్జిలకు వారు సూచనలు సలహాలు ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ఇన్ స్పెక్షన్ టీమ్ మెంబర్స్:ఈ. కృష్ణారెడ్డి, (ఈ ఎం) ఎస్.టిపిపి., జి. దామోదర్, ఎస్.ఈ. (ఇ!!యం) సి.హెచ్.పి., ఇల్లందు, డాక్టర్ బి.కళ్యాణ్, మెడికల్ సూపరింటెండెంట్, ఇల్లందు ఏరియా, కే.సుధాకర్, ఫోర్మన్ ఎల్కక్ట్రికల్, జి. నాగసాయి సందీప్, యఫ్.యం. (మెకానిక్), వీరితో పాటు ఇల్లందు ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి మధు,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు.

***చర్ల,డిసెంబర్ 11,( ప్రభాతవార్త )***

చర్ల మండలం లో గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థి ఎన్నికల్లో గెలుపొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.1.పులిగుండాల సర్పంచ్ గా మిడియం. లక్ష్మీ ్మ కాంగ్రెస్2, పెద్దిపల్లి సర్పంచ్ గా కణితి. రామకృష్ణ గారు కాంగ్రెస్3, కుర్నపల్లి సర్పంచ్ గా శ్యామల తిరుపతి రావు సిపీఐ4, గొంపల్లి సర్పంచ్ గా చారుశీల అశోక్ కాంగ్రెస్5, పూసుగుప్ప సర్పంచ్ గా కాక. సావిత్రి స్వతంత్ర అభ్యర్థి6, కేశవాపురం సర్పంచ్ గా కాపుల. శారద కాంగ్రెస్ 7, ఉప్పరిగూడెం సర్పంచ్ గా సోయం. నాగలక్షి ్మ బీఆర్ఎస్ 8, తిప్పాపురం సర్పంచ్ గా నూప సునీత సిపీఐ 9, కొత్తపల్లి సర్పంచ్ గా ఉప్పట్ల నాగలక్షి ్మ బీఆర్ఎస్ 10, కుదునూరు సర్పంచ్ గా కుంజా కమల బీఆర్ఎస్ 11, పెదముసిలేరు సర్పంచ్ గా బెండబోయిన సుహాసిని బీఆర్ఎస్ 12, సి కత్తిగూడెం సర్పంచ్ గా ఇర్ప ఉమ కాంగ్రెస్ 13,లింగాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా జి మంగ గెలుపు కాంగ్రెస్14, మొగళ్ళపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కుప్పా సత్యవతి గెలుపు కాంగ్రెస్15,బోదనెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా వంజం సింగయ్య గెలుపు స్వతం[16, లక్ష్మీ ్మకాలనీ సర్పంచ్ గా పూనెం జోగమహాలక్షి ్మ గెలుపు. కాంగ్రెస్17, గొమ్ముగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కణితి రమాదేవి గెలుపు కాంగ్రెస్ ఓ వర్గం మద్దతు తో18,తేగడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా జమ్ముల మురళీకృష్ణ గెలుపు బీఆర్ఎస్19,సత్యనారాయణ పురం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా చిక్కాల గౌతమి గెలుపు కాంగ్రెస్20,సుబ్బంపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాక. సత్యనారాయణ గెలుపు బీఆర్ఎస్21,కలివేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తెల్లం. లక్ష ్మణరావు గెలుపు కాంగ్రెస్22,కొయ్యూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాక రాజు గెలుపు కాంగ్రెస్23, చినముసిలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గా శ్యామల సీత గెలుపు కాంగ్రెస్24, దేవరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తెల్లం సుజాత గెలుపు. స్వతం[25, అర్,కొత్తగూడెం తుర్రం రవికుమార్ ( స్వతంత్ర )








## జాజిరెడ్డిగూడెం మండలంలో ప్రశాంతంగా పోలింగ్

**జాజిరెడ్డిగూడెం డిసెంబర్ 11 (ప్రభాతవార్త)**




జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని మొత్తం 17 గ్రామపంచాయతీల్లో గురువారం జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తి స్థాయి శాంతియుత వాతావరణంలో చోటు చేసుకున్నాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగి, ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షి ంచారు. దాంతో ఎక్కడా ఇబ్బందులు ఎదురుకాలేదు.పోలింగ్ పూర్తయిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై, రాత్రి 8:30 గంటలకల్లా అన్ని బూతుల్లో లెక్కింపు పూర్తి అయ్యింది. మొత్తం ప్రక్రియలో ఎక్కడా చిన్నపాటి ఉద్రిక్తత కూడా చోటుచేసుకోకపోవడం ఎన్నికల సిబ్బందికి, అధికారులకు ఉపశమనాన్ని కలిగించింది.ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు కావడంతో పార్లమెంట్, అసెంబ్లీ పోలింగ్ కంటే ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైంది. అభ్యర్థులు తమ గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకురావడంలో చురుకుగా వ్యవహరించారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఆటోలు మరియు వాహనాలు ఏర్పాటు చేసి వారికి ఓటు వేయడానికి సహాయపడ్డారు.ఉదయం నుంచీ మధ్యాహ్నం వరకు ఓటర్లు నిరంతరంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. దాంతో చాలా గ్రామాల్లో గణనీయంగా ఓటింగ్ నమోదు అయ్యింది. మొత్తం మీద జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి.

## గంగపుత్రులంతా ఐక్యత చాటాలి మెట్టు సాయికుమార్

**త్రిపురారం, డిసెంబర్ 11. ప్రభాతవార్త:.**



గంగపుత్రులందరూ ఐక్యతంగా పని చేసి పెద్ద దేవుల పల్లి సర్పంచ్ గా అంబటి రాము ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో గురువారం అంబటి రాము విజయాన్ని కాంక్షి స్తూ గంగపుత్రుల కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలులో భాగంగా బీసీ జనరల్ కి కేటాయించిన సర్పంచ్ స్థానాన్ని గంగపుత్రులకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గంగపుత్రులందరూ ఐక్యమత్యంతో పనిచేసి తమ సత్తాను చాటి ఆయనను, వార్డు సభ్యులందరినీ గెలిపించాలన్నారు. గంగపుత్రుల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు సహకారం అందిస్తానని అందుకు తమ ప్రతినిధిగా అంబటి రాముని సర్పంచ్ గా గెలిపించడంలో సంఘ బాధ్యులు అందరూ స్వచ్ఛందంగా సమిష్టిగా పని చేయాలన్నారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, సర్పంచ్ అభ్యర్థి అంబటి రాము, కవి, గాయకులు అంబటి వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గడిగే శ్రీనివాస్, గంగపుత్ర రాష్ట్ర

## సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా ఉద్యమాలే గెలిపిస్తాయి

### కావిడగుండ్ల సర్పంచ్ అభ్యర్థి బాడిస లక్ష్మణరావు

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):** అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించి నడిపించిన చరిత్ర సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీకి ఉందని ప్రజా ఉద్యమాలే తనను గెలిపిస్తాయని కావిడగుండ్ల సర్పంచ్ అభ్యర్థి బాడిస లక్ష్మణరావు పేర్కొన్నారు.






గురువారం నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ గత 30ఏళ్ళుగా అనేక భూ పోరాటాలు, కూలి పోరాటాలు, అనేక ఉద్యమాలు నిర్మించి ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించుకున్న చరిత్ర మాస్‌లైన్ పార్టీకి ఉందని అన్నారు. ఈక్రమంలో మారుమూల అటవీప్రాంతంలో ఉన్న కావిడగుండ్ల గ్రామాన్ని గ్రామ ప్రజల సహకారంతో రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు వచ్చే విధంగా విశేషమైన కృషి జరిగిందని ఆ ప్రజా చైతన్యమే పంచాయతీ ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పంచాయితీ ప్రజలు కూడా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం నిలబడే తనను సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు.

## నారాయణపురంలో మడకం కుమారి ముమ్మర ప్రచారం

### కాంగ్రెస్ పథకాలే గెలిపిస్తాయి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థినిగా కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న మడకం కుమారి ముమ్మర ప్రచారం చేస్తున్నారు. గురువారం నిర్వహించిన గడప గడపకు ప్రచారంలో



ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పంచాయతీలోని రామాలయం వీధిలో రెండు సిసి రోడ్లు పోయించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఏదో ఒక రూపేనా ప్రతీ ఇంట్లో అందుతూ సంతోషంగా ఉంటున్నారని ప్రచారంలో తెలిపారు.

## జిల్లాలో పూర్తయిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్గఢ్, లింగాలగణపురం మండలంలో జరిగిన మొదటి విడత ఎన్నికల సందర్భంగా 87.33శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

## నాగులగుంపులో సర్పంచ్ అభ్యర్థిని ప్రచారం

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):**



మల్లాయిగూడెం గ్రామ పంచాయతీ నుండి సిపిఎం బలపర్చిన మొడియం సీత పోటీ చేస్తుండగా గురువారం పంచాయతీ పరిధిలోని నాగులగుంపులో ప్రచారం నిర్వహించారు. కూలీలను ఓట్లు అభ్యర్థిస్తూ కొద్దిసేపు వ్యవసాయ పనులు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక, శ్రామికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించడంలో మొడియం సీత అగ్రభాగాన పోరాడారని అన్నారు. గ్రామ సమస్యలు తెలిసిన ఆమెను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్,(ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు,



చూర్ణీక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## పల్లె పోరుకు సర్వం సిద్ధం

### పోటీలో 72 మంది సర్పంచ్ అభ్యర్థులు

### మూడు పంచాయతీలు ఏకగ్రీవం

### ఎంపీడీవో రవీంద్రరెడ్డి

**దమ్మపేట రూరల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త :** దమ్మపేట మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగిలిన పంచాయతీలలో 72 మంది పోటీలో ఉన్నారని ఎంపీడీవో రవీందర్ రెడ్డి తెలిపారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో 262 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేశామన్నారు. పూసుకుంట, తాటి సుబ్బన్న గూడెం, అల్లిపల్లి పంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యాయన్నారు. మొద్దులగూడెం పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం కాగా నాలుగు వార్డులకు పోటీలు జరుగుతున్నాయన్నారు. మొండి వర్రె పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి పోటీపడుతుండగా వార్డులు ఏకగ్రీవంఅని తెలిపారు. 262 పోలింగ్ కేంద్రాల్లో 690 మంది పిఒలు, ఏపీవోలు పాల్గొంటారన్నారు. ఎన్నికలను నాలుగు జోన్లుగా ఏర్పాటు చేసి 6 రూట్ల లో 22 బస్సులను ఉపయోగిస్తున్నామన్నారు. పోలింగ్ సామాగ్రి సర్వం సిద్ధమని శుక్రవారం




పోలింగ్ సిబ్బంది చేరుకుంటారని 14 వ తేదీ నిర్వహించే ఎన్నికలకు వారికి కేటాయించిన గమ్యస్థానాలకు చేరుకుంటారన్నారు. 14వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 1:00 గంట వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. పంచాయతీ ఎన్నికలను ఎంపీడీవో, తహసిల్దార్, పోలీస్ లు పర్యవేక్షి ంచడం జరుగుతుందన్నారు. నేటి సాయంత్రం 5:00 గంటలకు అభ్యర్థులు ప్రచార పర్వాన్ని ముగించాలన్నారు.




## అభివృద్ధిచేస్తాం ...ఆశీర్వదించండి...

### సర్పంచ్ అభ్యర్థిని రమాదేవి, ఎమ్మెల్యే జారె

**దమ్మపేట రూరల్, డిసెంబర్ 11 (ప్రభాతవార్త :** దమ్మపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థినిగా ఒకసారి అవకాశం కల్పిస్తే అభివృద్ధి పనులు చేస్తామని పగడాల రమాదేవి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వారు మాట్లాడుతూ దమ్మపేట మేజర్ పంచాయతీ ఎన్నికలలో జనసేన, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్ బల్పర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పగడాల రమాదేవి తమ సమీప



అభ్యర్థిపై ప్రచారంలో ముందున్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్రామంలో రాజకీయ పరిణామాలు ఉత్కంఠ భరితంగా మారుతున్నాయి. బరిలో ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలను ప్రచారంలో ప్రజలకు వివరించారు. సర్పంచ్ అభ్యర్థిని రమాదేవి ఓటర్లను కలుస్తూ నేరుగా వారి సమస్యలను తెలుసుకుంటూ సమస్యలు పరిష్కరిస్తానని హామీలు ఇస్తున్నారు. బ్యాట్ గుర్తుపై పోటీ చేస్తున్న రమాదేవిని అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని, అలాగే వార్డు సభ్యులను గెలిపించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కోరారు. సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే గ్రామంలోని ప్రధాన సమస్యలు, ప్రతి వీధికి సిసి రోడ్, డ్రైనేజీ, పారిశుధ్యం, రాంజీ కుంటని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఆకట్టుకుంటూ ముందుకు వెళుతున్నారు. కార్యక్రమంలో కె.వి సత్యనారాయణ, చిన్న శెట్టి యుగంధర్, గోపి శాస్త్రి, మాజీ ప్రధాని సర్పంచ్ బాలాజీ , వార్డు సభ్యులు శ్రీను నాయక్, వెంకట్, తాళ్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ మహిళాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఒక అవకాశం ఇయ్యండ్రి.


**ఓటర్ల ఇంటి వద్ద పడిగాపులు కాస్తున్న అభ్యర్థులు.**
**ఏ అభ్యర్థులు వచ్చిన నీకే నా ఓటు అంటూ..బురిడీ కొట్టిస్తున్న ఓటర్లు.**
**హోరా హోరీ గా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం.**

ఏన్కూరు,డిసెంబర్ 11, ప్రభాతవార్త

:అక్క..అయ్యా..అమ్మ..ఈ ఒక్కసారి అవకాశ ఇయ్యండ్రి..అంటూ ఓటర్ల ఇం టి వద్ద..పడిగాపులు కాస్తున్నారు.అభ్యర్థులు మన గ్రామ అభివృద్ధికి..నావం తు కృషి చేస్తా అంటూ ఓటర్లను బ్రతిమి లాడుతున్న గ్రామ పంచాయతీ ఎ న్నికలలో పరిధిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థుల అభ్యర్థన..గ్రామపంచాయతీ ఎ న్నికలవేళ రాజకీయాలు వేడెక్కాయి. గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు ప్రచా రంలో జోరు పెంచాయి.ఈనెల 17వ తేదీన మూడోవ దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది.పగలు ప్రచారం..రాత్రి విందు భోజనాలు..అభ్యర్థులకు ఓ వైపు పగలు ముమ్మరం ప్రచారం..చేస్తూనే రాత్రి వేళల్లో వివి ధ వర్గాలతో మంతనాలు చేస్తున్నారు.సమ భావన సంఘాల మహిళలు..కా లనీల ప్రజలతో భేటీ అవుతున్నారు.

తమకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నా రు.గెలిస్తే చేయవలసిన పనులపై హామీలు ఇస్తున్నారు.కుల సంఘాలతో న మావేశం కావడ్డని ఎన్నికల సంఘం నిబంధనల నేపథ్యంలో..రాత్రి వేళల్లో ర హస్య సమావేశాలు నిర్వహిస్తున్నారు.కొన్ని ప్రాంతాలలో సాయంత్రం ప్రచార ము అనంతరం రాత్రి కాగానే ఓటర్లను మద్యంలో ముంచెత్తుతున్నారు.ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన వారని తమ అనుచరుల ఇళ్లకు రప్పించి దావత్ లు ఇ స్తున్నారు.బయట ప్రాంతంలో ఉంటున్న ఓటర్లు వారికి..వారి నివాసపు ప్రదే శాలలో విందు భోజనాలు చేయటం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు.వర్గాల వారీ గా..కుల సంఘాల వారిగా ఓట్లు అడుగుతూ..కాళ్ల..వేళ్ళ పడుతున్నారు.ప ల్లెల్లో..గ్రామాలలో కుల సంఘాలకు వర్గాల వారిగా రాత్రి పూట ప్రత్యేక సమా వేశాలు ఏర్పాటు చేసుకున్న అభ్యర్థుల గెలుపుకై..సర్పంచ్ అభ్యర్థులు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

సర్పంచ్.. వార్డు స్థానా లకు జరుగుతున్న ఎన్నికలతో పల్లె పోరు రసవత్తరంగా సాగుతుంది.ఓటర్ల ను మభ్య పెట్టడానికి పలు గ్రామాలలో కూడా రాత్రిపూట ప్రజలకు కావలసిన తినుబండారాలను..చికెన్ తో విందు భోజనాలు పెడుతూ ఓటర్లను తమ వై పు తిప్పు కోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.ఏ కుటుంబంలో ఎక్కువ ఓట్లు ఉన్నాయో..ఎక్కువసార్లు కలిస్తే తమకే ఓట్లు వేస్తారో నని వారిని కలు స్తున్నారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయతతో పలకరిస్తూ ముందుకు సాగుతున్నా రు.గ్రామాలలో ఓట్లు



రాబట్టుకునేందుకు నామినేషన్ వేసిన అభ్యర్థులు నా నా తిప్పలు పడుతున్నారు.ఉదయం నాలుగు..గంటల నుంచే ఇళ్లలోకి వెళ్లి పలకరించి ఓటు అభ్యర్థిస్తున్నారు.

గతంలో ఎడ మొఖం..పెడ ముఖంతో ఉ న్న వారిని సైతం ఎన్నికలవేళ కలిసి మాట్లాడుకుంటున్నారు.గతంలో జరిగిన విషయాలను మర్చిపోయి ఎన్నికలలో తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తు న్నారు.ఎన్నికలు పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది గ్రామాలలో బరిలో నిలిచిన నేతలు ఎన్నికల ప్రచారానికి సమయం తక్కువ ఉండడంతో అభ్యర్థులు త మ యొక్క సమయస్ఫూర్తి ని ఉపయోగించి ఓటర్లను తమ వైపు మలుచుకో వడానికి కృషి చేస్తున్నారు.అభ్యర్థులు తమ భార్యామనులతో ఇంటింటికి వెళ్లి ఆడపడుచులకు నుదిటి న కుంకుమ బొట్టు పెట్టి..తాము గెలిస్తే అన్ని రకాలు గా ఉంటామని వేడుకుంటున్నారు.ఓటర్లు కూడా భలే తెలివిగా ఏఅభ్యర్థి వ చ్చిన కూడా మీకే వేస్తాం..మీతోనే ఉంటాం..అంటూ అభ్యర్థులను బురిడీ కొ ట్టిస్తున్నారు.మరి ఎలా ఉంటుందో అభ్యర్థుల గెలుపు వేచి చూద్దాం.




## మండలంలో పూర్తయిన ఉప సర్పంచ్ ల ఎన్ని క





కారేపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

సింగరేణి మండలంలో ఏకగ్రీవ పంచాయతీలుగా ఎన్నికైన పంచాయితీల్లో బుధవారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఉపసర్పంచ్ పదవులకు ఎన్నికలు పూర్తయ్యాయి.1.బోటి తండా ఉపసర్పంచ్:బాదావత్ మంగీలాల్ 2.టేకులగూడెంఉపసర్పంచ్ బిక్కసాని భాస్కరరావు 3.కొత్త కమలాపురంఉప సర్పంచ్ దూదిపాల భాస్కరరావు 4.కొత్త తండా ఉపసర్పంచ్: అజ్మీర రవి 5.గిద్దవారిగూడెం ఉపసర్పంచ్:దేగల ధనలక్ష్మి 6.వెంకటయ్య తండ ఉప సర్పంచ్ బానోత్ రమేష్ పై తెలిపిన గ్రామపంచాయతీలు ఉప సర్పంచులు గా ఎన్నిక అయినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. అయితే ఏకగ్రీవంగా ఎన్నికైన ఈనెల 17వ తేదీన మూడవ దఫా పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తరువాత ఏకగ్రీవంగా గెలుపొందిన సర్పంచ్లకు అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ

## జోరందుకున్న ప్రచారం

కారేపల్లి డిసెంబర్ 11 ప్రభాతవార్త

పంచాయతీకి ఎన్నికల్లో భాగంగా ఈనెల 17వ తేదీన జరిగే 35 పంచాయతీల సర్పంచుల ఎన్నికల్లో మండల వ్యాప్తంగా 19 గ్రామపంచాయతీలో త్రిముఖ పోటీ అనివార్యమైంది. సింగరేణి మండలం లో 41 గ్రామపంచాయతీల్లో ఆరు గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కావడంతో ఈ నెల 17వ తేదీన 35 పంచాయతీలకు. ఎన్నికలు నిర్వహించనున్నారు. అయితే మండలంలో అభ్యర్థుల ప్రచారం జోరు అందుకుంది. ఆటోలు ట్రాలీల ద్వారా పోటీ చేసే అభ్యర్థులు ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు మండల. కేంద్రమైన కారేపల్లి భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో 8 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు . మండలంలో 10 గ్రామపంచాయతీలో ముఖాము ఖి పోటీ నెలకొంది. రెండు పంచాయతీలలో నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండగా ఒక పంచాయతీలో5 గురు అభ్యర్థులు మంగలి తండా పంచాయతీ లో ఏడుగురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ తేదీ సమీపి స్తుండడంతో గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఊపందుకుం టోంది. పోటాపోటీగా అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ తమ ఓటు వేయా లంటూ వేడుకుంటున్నారు. తాను గెలిస్తే



గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని, గ్రామ ప్రజలకు అం దుబాటులో ఉంటానని అనేక వాగ్దానాలు గుప్పిస్తు న్నారు. కొన్ని గ్రామాల్లో సాధ్యం కాని హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. ఖర్చు చేయ డంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ పనుల సీజన్ కావడంతో పొద్దంతా రైతులు, మహిళలు ఇళ్లల్లో ఉండడం లేదు. వరి నాట్లు వేసేందుకు, పత్తి ఏరేందుకు వెళుతున్నారు. దీంతో అభ్యర్థులు తెల్లవారు జాము ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.

## ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా

కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:



ప్రజలకు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటానని వారి కష్టసుఖాల్లోనూ పాలుపంచుకుం టానని కామేపల్లి మండలం రామకృష్ణా పురం పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గుగు లోత్ బుజ్జి రాందాస్ నాయక్ స్పష్టం చే శారు.రామకృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని హరిచంద్రపురం,శ్రీరామ్ నగర్ , ఆర్కే పురం గ్రామాల్లో శుక్రవారం ఇం టింటా ప్రచారం నిర్వహించారు.ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రజలు ఎన్నికల్లో ఆదరించి గెలిపించా లని కోరారు.పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలుపుతా నని అన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తా నని తెలిపారు.ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు.శుక్రవారం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ప్రజలు,గిరిజనులు, అభిమానులు,మద్దతుదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు బుజ్జి రాందాస్ నాయక్ కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామస్తు లు, గిరిజనులు,యువజనులు,అభిమా నులు విరివిగా పాల్గొన్నారు.

## గ్రామ సీమల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కామేపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

గ్రామ సీమల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రిక ల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చరణ్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,కొండాయి గూడెం సొసైటీ ఛైర్మన్ ధనియాకుల హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి , జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మ హమ్మద్,మద్దినేని రమేష్ బాబు అన్నారు .పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బ లపరిచిన సర్పంచ్,వార్డు అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ గురువారం కామే పల్లి మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని కామేపల్లి, రామకృష్ణాపురం, బాసిత్ నగర్, ముచ్చర్ల, గరిడేపల్లి, బర్లగూడెం, గోవింద్రాల, కొమ్మినే పల్లి, సాతానిగూడెం, నెమలిపురి, మద్దుల పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచార సభ ల్లో వారు మాట్లాడుతూ గత పాలకులు గ్రామాల్లో కనీసం పారిశుద్ధ్య పనులు చేసి న పాపాన పోలేదని ప్రజలకు ఎలాంటి సదుపాయాలు కల్పించలేదని ఆరోపించా రు.గ్రామాలను అన్ని రంగాల్లో దివాళ తీయించారని విమర్శించారు.నిరంతరం ప్రజ అభివృద్ధి సంక్షేమం కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలి పించాలని ప్రజలను



కోరారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాజీ సర్పం చులు అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర అర్జున్ నాయక్,కొర్ర రాములు,మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం, బుక్య సీతారాములు, అజ్మీర చిన్న,అజ్మీర రవి, అజ్మీర భాస్కర్, రెడబోతు గోపిరెడ్డి,బాలు, దీనా, వరికొల్లు సైదులు, గాదె రాంబాబు , నాగరాజు,డి.అనురాధ,బుజ్జి, గండు సాగర్, పవన్, నవీన్, అఖిల్ తదితరు లు పాల్గొన్నారు.

## అష్ణగుర్తిలో సిపిఐ(ఎం) అభ్యర్థి కంచర్ల అనిత గెలుపు

వైరా రూరల్ డిసెంబర్ 11 (ప్రభాతవార్త )



వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత 126 మెజారిటీతో విజయం సాధించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, టిడిపి బలపరిచిన సిపిఐ(ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి కంచర్ల అనిత సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి యాదాల మల్లేశ్వరితో హోరాహోరీగా జరిగిన పోరులో 126 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. అష్ణగుర్తి గ్రామంలోని 10 వార్డులలో సిపిఐ(ఎం), బిఆర్ఎస్, కాంగ్రెస్ కూటమి అభ్యర్థులు చిత్తూరు జయమ్మ, రేమల్లి శ్రీకాంత్, తాళ్ల సుజాత, కంచర్ల వెంకటమ్మ, కొమ్మోజు బాబు, చిత్తూరు నవీన్, గుడిమల్ల శ్రీకాంత్, తాళ్ల సుజాత 8 వార్డులు గెలుచుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు గుమ్మా స్వరూప, వేంసాని వెంకటేశ్వరరావు 2 వార్డులను గెలుచుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, డిసెంబర్ 11,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా కుటుంబ సమేతంగా ఓటు హక్కును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వినియోగించుకున్నారు.ప్రజలంతా సకాలంలో ఓటు వేయాలి,ఓటు చాలా విలువైనదని,ఓటు హక్కును ప్రజలంతా వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు.

# గంగారం ప్రజలకు "మధుబాబు" వరాలు జల్లు....

## సర్పంచ్ ప్రమాణ స్వీకారం రోజే మోడల్ ఇంటిగ్రేటెడ్ భవనం శంకుస్థాపన....

సత్తుపల్లి డిసెంబరు 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ ప్రజలకు మాజీ మండల వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టినాయన )తనయుడు గ్రామ అభివృద్ధి ప్రదాత మండల కాంగ్రెస్ యువనేత దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) గ్రామానికివరాల జల్లు కురిపించారు. ఈనెల 17 తారీఖునజరగనున్నపంచాయతీఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల రేవతి సమక్షంలో గురువారం గంగారంలోతాము ప్రజలకు చేయాల్సి న పనుల మ్యానిఫెస్టోను విడుదల చేశారు. సర్పంచ్ గా గెలిచిన ప్రమాణస్వీకారం తొలి రోజునే రాష్ట్రంలో ఎక్కడా లేనట్టు విధంగా గంగారం గ్రామంలో తొలిసారిగా మోడల్ ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవనాన్ని నిర్మించు తలపెట్టామని, మేము గెలిచిన వారం రోజుల్లో గ్రామం మొత్తం డ్రైనేజీ కాలువలు నిర్మాణం ప్రారంభిస్తాం, గ్రామ వ్యాప్తంగా ఉన్న మంచినీటి సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తాం, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తాం, మూడు నెలల్లో గ్రామంలోని అన్ని వీధులలో సిసి రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తాం, గ్రామంలో వీధులు ఉ ఊడ్చుటానికి ఎలక్ట్రికల్ మిషనరీ ఏర్పాటు చేస్తాం, గ్రామంలో అవసరమైన చోట్ల దేవాలయాలు, చర్చిల, మసీదులు, నిర్మాణం చేస్తాం, ప్రజల సౌకర్యార్థం 600 మంది కూర్చునే విధంగా కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం జరుగుతుంది, గంగారం బంగ్లా ఆవరణలో పార్కు ఆధునికరణ చేయించి బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నిరుద్యోగులకు లైబ్రరీ ఏర్పాటు చేస్తాం, ప్రజలకు ఉపయోగపడే విధంగా గంగారం ఉన్నత పాఠశాలలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తాం, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయిస్తాం, గంగారం గ్రామంలో ప్రతి కూడలిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం, గంగారం చెరువు ఆధునీకరణ పనులు స్నానాల ఘాటు ఏర్పాటు చేస్తాం, దాసరి వీరారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణలో వాకింగ్ ట్రాక్ నిర్మించబడతాయి, జాతీయ నాయకుల అందరి విగ్రహాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది, గ్రామంలో ప్రతి కాలనీలో ప్రజలకు ఉపయోగమైన వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేస్తాం, ప్రతిరోజు ప్రతి వీధికి మీ ఇంటి ముందుకు వచ్చి మీ ఇండ్లలో చెత్త తీసుకెళ్లడానికి రెండు కొత్త ట్రాక్టర్లు ఏర్పాటు చేస్తాం, గంగారం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని సర్పంచి అభ్యర్థి కాకర్ల రేవతిని అత్యధిక ఓట్ల మెజార్టీ తో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థిస్తూ ఈ మేనిఫెస్టో ను దాసరి మధుమోహన్ రెడ్డి తన వరాల జల్లు ను ప్రజలకు విడుదల చేశారు. అనంతరం గ్రామంలో సర్పంచి అభ్యర్థిగా రంగంలో ఉన్న కాకర్ల రేవతి కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటర్లను తనదైన శైలిలో దాసరి మధుమోహన్ రెడ్డి, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆయన వెంట కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, కోటమర్తి రమేషు, కరాటే రమేష్, కోటమర్తి జోహార్ లాల్, జల్లిపల్లి వాసుదేవరావు, ఎస్కె సుభాని, మొగిలిచర్ల భాస్కరరావు, కోట శీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.





# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనకు బాధ్యులెవరు ?

### హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపనకు గుడ్డ కట్టని వైనం
### అభ్యర్థుల మధ్య న్యాయమైన సమాన పోటీ లోపించే ప్రమాదం
### ఎన్నికల సంఘం స్పందించాలని పలువురి విజ్ఞప్తి

అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 11, ప్రభాతవార్త:

:తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల ఎన్నికల సందడి గ్రామాల్లో నెలకొన్న నేపథ్యంలో మండలాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి)అమల్లో ఉందని పాఠకులందరికీ విధితమే.ఎన్నికల సంఘం నుండి ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో భాగంగా ఎన్నికల్లో నిలిచిన అభ్యర్థులతో న్యాయమైన సమాన పోటీని నిర్ధారించడానికై...ఇప్పటికే కొనసాగుతున్న ప్రభుత్వ సాధారణ పనులు మినహాయించి.ఓటర్లపై ప్రభావం చూపడానికి ప్రయత్నంగా పరిగణించబడతాయని భావించి.ప్రభుత్వ నిధులతో కొత్త పనుల ప్రకటనలు,శంకుస్థాపనలు,ప్రారంభోత్స వాలను బహిరంగ ప్రదర్శణలో ఉండకూడదని నిషేధించినప్పటికీ... అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎంసిసి కోడ్ అమలులో ఉన్న గ్రామపంచాయతీల రెండో విడత ఎన్నికల సమయంలో అధికారుల నిరక్ష ్యల్లకుతావిస్తూ...హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు చేసిన శంకుస్థాపన బహిరంగంగా ప్రదర్శణగా దర్శణమిస్తోంది. అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామపంచాయతీ కంపగూడెం గ్రామం శివారులోని కోటిరెడ్డివాగు పై 3 కోట్లు 25 లక్షలు రూపాయలు వ్యయంతో నిర్మించదలచిహై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంకు జూన్ 20 తేదీన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మువ్వా విజయబాబు విచ్చేసి శంకుస్థాపన చేశారు.ప్రభుత్వాధికారుల ఏమరపాటో...ఏమో కానీ...హై లెవెల్ బ్రిడ్జి శంకుస్థాపన దిమ్మెకు గుడ్డను కట్టకుండా వదిలివేశారు.అటుగా వెళ్లే ఎంతోమంది ఓటర్లు శంకుస్థాపన దిమ్మను చూసి అభ్యర్థుల మధ్య నెలకొన్న న్యాయమైన సమాన పోటీ లోపించి.అధికారపార్టీ అభ్యర్థి వైపు దిశాగా ప్రభావితులయ్యే ప్రమాదకర అవకాశం లేకపోలేదని.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించి. సంబంధిత బాధితులపై చర్యలు గైకొనాలని. గ్రామంలోని పలువురు కోరుతున్నారు.






## కండే ముత్యాలుకు నివాళులర్పించిన. శీలం

పెనుబల్లి, డిసెంబర్ 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని అడవి మల్లెల సిపిఎం సీనియర్ నాయకులు కండే



ముత్యాలు చిత్రపటానికి గురువారం సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి నివాళులర్పించారు. అలాగే సిపిఎం మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి తల్లి తడికమల్ల రోశమ్మ మంగళవారం మృతిచెందగా వారి కుటుంబాన్ని శీలం సత్యనారాయణ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిట్టి మోదుల కృష్ణయ్య, కండే సత్యం, తేళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

### పదవిలో ఉన్నప్పుడు ప్రజలను దోచుకున్నారు
### దోచుకుని దాచుకోవడం కోసమే పదవి
### ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకుడు జీవిస్ చౌదరి ధ్వజం

చుంచుపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

పంచాయతీలు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ అభ్యర్థుల ద్వారానే అది సాధ్యమవుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జేబీఎస్ చౌదరి స్పష్టం చేశారు. చుంచుపల్లి మండలం రామాంజనేయ కాలనీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... గతంలో పనిచేసిన సర్పంచ్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ప్రజల సొమ్మును దోచుకొని వెంచర్లలో పెట్టి 50 ఎకరాల భూమి కొనుగోలు చేశారని అన్నారు దోచుకొని దాచుకోవడానికి వారు పరిధిలోకి వస్తున్నారు అని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు ఇలాంటి రాజకీయ నాయకులను దగ్గర కూడా రానీయకూడదని పంచాయతీని అభివృద్ధి చేస్తానని చెప్పి ప్రజల సమస్యలను పరిష్కరించకుండా గాలికి వదిలేసి తనప్రయోజనం కోసమే పాకులాడుతూ ఉన్న నాయకులను ఓట్ల ద్వారా ఓడించాలని కోరారు మీ అందరికీ అండగా మంత్రి పొంగులేటి ఉన్నారని, ఏ సమస్య వచ్చిన ఆయన పరిష్కరిస్తారని చెప్పారు. మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుని నాయకులకు ఈ ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని అన్నారు. ప్రజలు విజ్ఞలతో ఆలోచించి మార్పు కోరుకుంటున్నారని ఖచ్చితంగా కాంగ్రెస్ నాయకులు గెలిచి తీరుతారని చెప్పారు.



# మొదటి విడత పోలింగ్‌తీరును పరిశీలించిన అబ్జర్వర్, కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాలోని చిల్పూర్, స్టేషన్‌ఘన్‌పూర్,రఘునాథపల్లి, జఫర్‌గడ్, లింగాలఘణపురం మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గురువారం జరుగుతున్న మొదటి విడత పోలింగ్ తీరును ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ముందుగా కలెక్టరేట్ నుంచి వెబ్‌కాస్టింగ్ ద్వారా వివిధ మండలాల పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ రవికిరణ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించారు. ఈసందర్భంగా ఓటరు జాబితాలో ఓటర్లకు క్రమసంఖ్య సరిచూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్‌శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేయాలని స్టేజ్-2 రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. మధ్యాహ్నం ఒంటిగంటలోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటువేసేందుకు క్యూలో ఉన్న వారందరికి ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు.

– పోలింగ్ కేంద్రం సందర్శించిన అదనపు కలెక్టర్..:

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.

**–మధ్యాహ్నం ఒంటిగంట వరకు మండలాల వారీగా పోలైన ఓట్ల వివరాలు..:**

జిల్లాలోని చిల్పూర్‌లో మొత్తం 31129ఓట్లకు గాను పురుషులు 15380, మహిళా ఓటర్లు 15749మంది ఉన్నారు. ఉదయం 9గంటల వరకు 6,961ఓట్లు పోల్‌కాగా, 11గంటల వరకు 13,329ఓట్లు పోల్ నమోదు కాగా, మధ్యాహ్నం ఒంటి గంట వరకు 23,719ఓట్లు పోల్ (76.20శాతం) నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో మొత్తం 26031ఓట్లకు గాను పురుష ఓటర్లు 12906, మహిళా ఓటర్లు 13124మంది ఉన్నారు. కాగా, ఉదయం



9గంటల వరకు 6767ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 14362ఓట్లు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 21184ఓట్లు పోల్ (81.38శాతం) నమోదు అయినట్లు తెలిపారు. అలాగే లింగాలఘణపురంలో మొత్తం 33356ఓట్లకు గాను పురుష ఓటర్లు 16323, మహిళా ఓటర్లు 17033 ఉన్నారు. కాగా, ఉదయం 9గంటల వరకు 6467ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 16973ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 23500ఓట్లు (70.45శాతం) నమోదు అయినట్లు తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లిలో మొత్తం 42007ఓట్లకు గాను పురుష ఓటర్లు 20780, మహిళా ఓటర్లు 21226మంది ఉండగా, వారిలో ఉదయం 9గంటల వరకు 8619ఓట్లు నమోదుకాగా, 11గంటల వరకు 23248ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 33266ఓట్లు (79.19శాతం) నమోదు అయినట్లు తెలిపారు. జఫర్‌గడ్‌లో మొత్తం 33975ఓట్లకు గాను పురుష ఓటర్లు 16798, మహిళా ఓటర్లు 17176 ఉన్నారు. కాగా, ఉదయం 9గంటల వరకు 6127ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 11874ఓట్లు పోల్ కాగా, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 29154 ఓట్లు (85.81శాతం) నమోదు అయినట్లు తెలిపారు. మొదటి విడతలో భాగంగా నిర్వహించిన ఎన్నికల్లో మొత్తం 1,66,497మంది ఓటర్లకు గాను పురుష ఓటర్లు 82,187ఉండగా, మహిళా ఓటర్లు 84,308మంది ఉన్నారు. వారిలో ఉదయం 9గంటల వరకు జరిగిన పోలింగ్‌లో 34941ఓట్లు నమోదు కాగా, 11గంటల వరకు 79,786ఓట్లు, మధ్యాహ్నం ఒంటిగంట వరకు 1,30,823ఓట్లు (78.57శాతం) నమోదు అయినట్లు అధికారులు తెలిపారు.







## జిల్లాలో పూర్తయిన మొదటి విడత ఎన్నికల ప్రక్రియ

**- 87.33శాతం పోలింగ్ నమోదు**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో మొదటి విడత ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా పూర్తిచేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, జాఫర్గడ్, లింగాలగణపురం మండలంలో జరిగిన మొదటి విడత ఎన్నికల సందర్భంగా 87.33శాతం పోలింగ్ నమోదు అయ్యిందన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.మొదటి విడత ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ, కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, పోలింగ్ అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 14, 17తేదీలలో జరగనున్న 2వ, 3వ విడతల ఎన్నికలను కూడా అధికారులు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.






## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు టీజేఎస్ మద్దతు

**టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాసరావు వెల్లడి**

*నేలకొండపల్లి, డిసెంబర్ 11 (ప్రభాతవార్త):* స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు తెలంగాణ జన సమితి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాసరావు



వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత విజయాన్ని కాంక్షి స్తూ మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ కు ఓటర్లు అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. స్థానిక ఆడబిడ్డగా సమస్యల పై అవగాహన కలిగిన, విద్యావంతురాలు పసుపులేటి శ్రీలతకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం టీజేఎస్ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పదేళ్లలో పంచాయతీలను పట్టించుకోని బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా నాయకులు తీగ రాముడు, మందడి వెంకటరెడ్డి, జీ.నాగమణి, బెల్లంకొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న స్వతంత్ర అభ్యర్థి షాజహా..

చండ్రుగొండ ప్రభాతవార్త: చండ్రుగొండ మండలంలోని చండ్రుగొండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 10వ వార్డు స్వతంత్ర అభ్యర్థి షేక్ షాజహా వార్డు ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ , గ్యాస్ స్టవ్ , గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇదే సందర్భంలో వార్డ్ లోని మహిళలు, యువత, వార్డు పెద్దలు, షాజహా ను ఆదరిస్తున్నారు. తొలిసారి ఓ గృహిణి ఏ పార్టీతో మద్దతు లేకుండా పోరులో దిగి ఇటు అధికార పార్టీ, అటు ప్రతిపక్ష పార్టీ నాయకులతో సమానంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ అందరి ఆశీర్వాదాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థి షాజహా మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా తన వార్డు పరిధిలో ఉన్న బాలు పంతులు రైస్ మిల్లు బజార్, పాత అయ్యన్నపాలెం, ఇమ్మడి రామయ్య బంజరలో, సరైన రోడ్డు మార్గాలు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, వార్డులో శానిటేషన్, లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలన్నిటిని పంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలనే లక్ష్యంతో స్వతంత్ర అభ్యర్థిగా 10వ వార్డు నుంచి నేను బరిలో నిలవడం జరిగిందన్నారు. వార్డు సభ్యులు సైతం తనను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారని. వారి సమస్యల పరిష్కారానికి నేను ప్రతినిధిగా ఉంటానని హామీ ఇచ్చారు.



# ఎన్నికల సరళిని పరిశీలించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం,ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గం లోని భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు కల్పించిన సదుపాయాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.గురువారం భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలు బిఈడి కాలేజ్, నన్నపనేని హై స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ఉదయం నుంచే ఓటర్లలో చైతన్యం వెల్లివిరుస్తున్నదని, అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం1:00 గంట వరకు మాత్రమే సమయం ఉన్నదని, ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు సూచించారు.అనంతరం ఓటింగ్ ప్రక్రియ ఎలా జరుగుతున్నదని పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా త్వరగా ఓటు వేయించి పంపించాలని, వయోవృద్ధులు, వికలాంగులకు



వాలంటీర్ సహాయంతో ఓట్లు వేయించాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకు ఏర్పాటుచేసిన వసతి సౌకర్యాల గురించి ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. భద్రాచలంలో గురువారం నాడు జరిగిన గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్న పోలింగ్ సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ముగించడం జరిగిందని, 60 పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించిన పిఓలు, ఓపిఓలు, రూట్ ఆఫీసర్లు మరియు ఇతర సిబ్బంది బాధ్యతతో తమకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా నిర్వహించడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడం సిబ్బందికి సహకారం అందించి వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా పోలింగ్ వీధులలో పాల్గొనే అధికారులు వారి సిబ్బందిని తీసుకుని సకాలంలో వివిధ పోలింగ్ స్టేషనులకు సురక్షి తంగా చేరుకొని అన్ని ఏర్పాట్లు చేసుకొని, సమయాన్నికూలంగా ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించి తిరిగి కౌటింగ్ కేంద్రాలకు తీసుకొని రావడానికి సహకరించిన వివిధ పోలింగ్ స్టేషన్లోని వార్డు ప్రజలకు మరియు పోలింగ్ ఏజెంట్లకు అలాగే ప్రత్యేక రక్షణ కల్పించిన పోలీసులకు, సామాగ్రి తరలించడానికి తిరిగి తీసుకోని రావడానికి అహర్నిశలు పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి, వాలంటీర్స్ అందరికీ పేరుపేరునా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంపీడీవో నారాయణ, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జిపిఈఓ శ్రీనివాస్ మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# పంచాయతీల్లో పట్టు సాధించిన కాంగ్రెస్

## ఉత్కంఠ రేపుతున్న సమితి సింగారం కౌంటింగ్

*మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 11:*

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా సర్పంచ్ స్థానాలు గెలుచుకుంది. రెండేళ్ల కాంగ్రెస్ పాలన ను రెఫరెండం తీసుకొని ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా భావించి ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్ కు మెజారిటీ స్థానాలు ఇచ్చి ప్రజలు స్థానిక పట్టం గట్టారు.ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజక వర్గంలో 7 మండలాల్లో 117 సర్పంచ్ స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తన సొంత మండలంలో ని 14 గ్రామ పంచాయతీ ల్లో 8 పంచాయితీ ల్లో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకన్నారు. ఒక స్థానం సిపిఎం దక్కించుకుంది. సీపీఐ పార్టీ రెండు సర్పంచ్ స్థానాల్లో గెలుపొందగా,విపక్ష బి ఆర్ ఎస్ రెండు సర్పంచ్ స్థానాల్లో ఆధిక్యం ప్రదర్శించింది. విప్పల సింగారం సర్పంచ్ గా పాల్వంచ రాములు, గుట్టమల్లారం కారం పూజిత,లంకమల్లారం పూనెం రమేష్ బుగ్గశెట్టిపల్లి మాధవి , తోగ్గుడెం మడకం కృష్ణ,కట్టు మల్లారంజిగిడి ప్రసాద్,తిర్లపురంపాయం చిట్టెమ్మ, సాంబాయిగూడెంచిడెం ఉషారా ణి,దమ్మక్క పేటమడి స్వరూప, ముత్యాల మ్మ నగర్కొమరం జంపేశ్వరి, పగిడేరుకుంజా శ్రవణ్ కుమార్,రా మనుజావారంబాడీస కల్పన,కూనవరంఎనిక శ్వేత లు సర్పంచ్ లుగా గెలుపొందారు.సమితిసింగారం సర్పంచ్ ఎన్నికకు సంబంధించి కౌంటింగ్ కొనసాగుతుంది



# నందాతండా నా ఊరు...

**ఊరి ప్రజలు నావాళ్లు..**

**ఆశీర్వదించండి..**

**అభివృద్ధి చేస్తా..**

**నందాతండా సర్పంచ్ అభ్యర్థి**

**మాలోత్ బలరాం కత్తెర గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థన ..**

*చుంచుపల్లి, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

మండలంలోని నందాతండా గ్రామ ప్రజలు నా కుటుంబ సభ్యులు.. వాళ్ల అభివృద్ధి నా బాధ్యత.. అభివృద్ధి ఒక్కటే కాదు, వ్యక్తిగతంగా కూడా సుదీర్ఘకాలంగా ఊరి ప్రజలకు ఉపయోగపడుతున్నా.. ఆశీర్వదిస్తారనే అభిప్రాయంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేశా.. గెలిపిస్తే అహర్నిశలు కృషి చేస్తానని నందా తండా పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మాలోత్ బలరాం నాయక్ అన్నారు. నందాతండా అభివృద్ధి కోసం కష్టపడతా అంటున్నారు. డ్రైనేజీ లేని వీధుల్లో డ్రైన్లు కట్టిస్తానని, రోడ్డు లేని వార్డుల్లో సిసి రోడ్లు నిర్మిస్తానని, గ్రామంలోని అన్ని వార్డుల్లో సోలార్ లైట్లు వేయిస్తానని, మహిళల కోసం వృత్తి శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయిస్తానని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, చదువుకున్న యువకులు చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు రుణ సౌకర్యం కల్పిస్తానని, రైతుల కోసం విత్తన విక్రయ కేంద్రం మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని, స్థలం లేని పేద కుటుంబాలకు ప్రభుత్వ స్థలం కల్పించి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి నిరుద్యోగులకు తక్కువ అద్దెతో గదులు ఇస్తానన్నారు.. పాడి పరిశ్రమ, కోళ్ల ఫారాలు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు సబ్సిడీతో ప్రభుత్వ కల్పిస్తానన్నారు... కత్తెర గుర్తుపై ఓటు వేసి తనతో పాటు గ్రామంలోని అన్ని వార్డుల్లో పోటీ చేసే తన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని విజ్ఞప్తి చేశారు.



# అనూష గెలుపు ఖాయం...

**అఖండ మెజార్టీనిచ్చేందుకు ఎదురుచూస్తున్న ఓటర్లు**

**ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి అనూష**

*రుద్రంపూర్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గౌతమ్ పూర్ పంచాయతీ అభ్యర్థిని బానోత్ అనూష గెలుపు ఖరారు అయినట్లు తెలుస్తోంది పంచాయతీలోని ఓటర్లంతా అనూషకే మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అభ్యర్థి ఇంటింటికి తిరిగి ఓటర్లను కలుసుకున్నారు. ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ఓటర్లను



వేడుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని చెప్తున్నారు. పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇస్తున్నారు. పట్టబద్రులు రాలైన తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్, గోపు కుమారస్వామి, వెంకటరమణ, అబ్బులు, సుబ్బారెడ్డి, రాజేశ్వరరావు, కొలిపాక సత్యనారాయణ పాల్గొన్నారు.